# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 15, 2013

పంతొమ్మిదవ సమావేశము, సంపుటము I, నంబరు. 2

నందననామ సం. ఫాల్గుణ శు. 4

**FRIDAY, THE 15TH MARCH, 2013**

**NINETEENTH SESSION, VOLUME I, NO.2**
**24TH PHALGUN, 1934 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |

|  |  |  |
|---|---|---|
|  |  | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
|  |  | శ్రీ ఎస్. రామనరసింహం |
|  |  | శ్రీమతి టి. సత్యవేదకుమారి |
|  |  | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**శుక్ర వారం, మార్చి 15, 2013**

**అధికార నివేదిక**

**విషయ సూచిక**

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానాలు.
3. సంతాప ప్రతిపాదన.
4. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు.
5. అర్జీల సమర్పణ.
6. (స్పెషల్ మెన్షన్ ) ప్రత్యేక ప్రస్తావన.
7. గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మా నంపై చర్చ.

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2013, మార్చి 15వ తేది, శుక్ర వారం

## పంతొమ్మిదవ సమావేశపు మూడవ రోజు

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

– – –

## 1. వాయిదా తీర్మానాల తిరస్కరణ

MR.CHAIRMAN: Today, I have received six adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao and others regarding need to discuss about the failure of the Government to supply required power and impact of power cuts on the public and different sectors in the State is disallowed.

The second adjournment motion notice given by Sri Jalli Wilson Garu and others regarding need to discuss about the shortage of power supply to the households in the State is disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to discuss about the lifting of power cuts and supply of quality power to the agricultural sector in order to save the crops in Rabi season is disallowed.

The fourth adjournment motion notice given by Sri Syed Altaf Hyder Razvi Garu and others regarding need to discuss about the acute shortage of drinking water supply in the State particularly under the GHMC and Old City area of Hyderabad and need to take up Krishna Phase-III scheme is disallowed.

The fifth adjournment motion notice given by Sri Kapilavai Dileep Kumar Garu and others regarding need to adopt a fresh resolution in the Legislative Council for formation of separate Telangana State is disallowed.

The sixth adjournment motion notice given by Sri M.V.S. Sarma Garu regarding need to discuss about the power cuts to manufacturing units in the State and withdrawal of hike in power tariff is disallowed.

(addressing Sri Sri Syed Altaf Hyder Razvi) You have given adjournment motion notice on shortage of drinking water. You come under Rule 70, I will allow tomorrow.

శ్రీ దాడి వీరభద్రరావు (అస్థానిక సంస్థలు) : అధ్యక్షా, రాష్ట్రంలో పెరిగిన ఛార్జీలను తగ్గించేందుకు మేము నిన్న కూడా డిమాండ్ చేయడం జరిగింది. పెరిగిన సర్‌ఛార్జీల వలన ప్రజలపై విపరీతమైన భారం పెరిగింది. ప్రజల తాలూకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని దానిపై ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి. పెంచిన చార్జీలను ఉపసంహరించుకున్నట్లుగా రాష్ట్రప్రభుత్వం ప్రకటన చేస్తే ప్రజలకు ఉపకారం చేసినవారవుతారు. ఏ విధంగా విద్యుత్తు కోతను అధిగమిస్తారు, విద్యుత్తును సరఫరా చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటారనే వివరాలు చెప్పవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన ఉన్నది. సభను కొంతసేపు వాయిదా వేసి దానిపై ప్రభుత్వాన్ని ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాము.

MR. CHAIRMAN: You come under Rule 70, I will allow it.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఛార్జీలను విపరీతంగా పెంచిన విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాము. దీనివల్ల ప్రభుత్వానికి నష్టం వస్తుంది, పార్టీకి కూడా నష్టం వస్తుంది. ప్రభుత్వం కూడా మరీ మొండిగా ఉండకుండా ఒకసారి పునరాలోచన చేయవలసిన అవసరం ఉంది. పెంచిన చార్జీలను, సర్ ఛార్జీలను తగ్గించడానికి చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

(ఈ దశలో తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు తమ స్థానంలో లేచి నిలబడి " తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై వెంటనే తీర్మానం చేయాలి " అనే ప్లకార్డును ప్రదర్శించసాగారు. )

శ్రీ చేరుపల్లి సీతారాములు ః గ్రామాలలో 16 గంటలు విద్యుత్ కోత ఉంటున్నది.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) ః చాలా ప్రాంతాలలో విద్యుత్తు కొరత వల్ల అనేకమంది కార్మికులు లే-ఆఫ్‌కు గురవుతున్నారు. దీనివల్ల వారు బ్రతుకు తెరువు కోల్పోయి చాలా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలని కోరుతున్నాము. మా అందరి ఆందోళనకు ప్రభుత్వం ప్రతిస్పందిస్తే బాగుంటుంది.

శ్రీ నారదాసు లక్ష్మణరావు (అసెంబ్లీ) ః తెలంగాణా మీద సత్వరమే నిర్ణయం తీసుకోవాలని గతంలో ఈ సభ ఏకగ్రీవంగా అప్పీల్ చేసింది. అయితే, దానిని ఇంతవరకూ కేంద్రానికి పంపించలేదు. మన సభలో చేసిన అప్పీల్‌ను ఇంతవరకూ పంపకపోవడమనేది విచారకరం. కాబట్టి, దానిని వెంటనే కేంద్రానికి పంపించాలని మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: I will see the record and pursue that matter.

శ్రీ చేరుపల్లి సీతారాములుః సార్, గ్రామాలలో రైతులకు కనీసం మూడు, నాలుగు గంటలు కూడా కంటిన్యూగా విద్యుత్తు సరఫరా జరగడం లేదు. పొలాలు ఎండిపోయాయి. వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా పోయింది. అందుకని దానిమీద చర్చించవలసిన అవసరం ఉన్నది. గ్రామాలలో 16 గంటలు, మండలాలలో 8 గంటలు, జిల్లా కేంద్రాలలో 6 గంటలు, నగరాలలో 4 గంటలు విద్యుత్తు కోత ఉండడం వల్ల ప్రజలు బ్రతికే పరిస్థితే కనబడడం లేదు. అందుకని విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలి, విద్యుత్తు కోతను ఎత్తి వేయాలి. కాబట్టి ఈ విషయాన్ని చర్చించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను.

02.150313
10.10 AM/VSR/IKR

SRI SYED ALTAF HYDER RAZVI (అసెంబ్లీ) : We have given adjournment motion for water scarcity in the entire State - drinking water as well as water being supplied to the farmers also. The problem we are facing here is, every year we are bringing the issue of shortage of water during summer season before the House. The entire City goes with the water scarcity. Nothing serious is being done in the matter. Even though Krishna Phase-III finds a mention every year both in the Governor's address as well as in the Budget, no progress is being made in that direction. Every year the entire City is facing acute shortage of drinking water. It is a problem for every one.

MR. CHAIRMAN: You are late in mentioning. I already brought to the notice of the Hon'ble Minister, Municipal Administration before Governor's address in the Central Hall. He is here now.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, let him respond and give us the situation.

MR. CHAIRMAN: I know this problem. Everybody knows it. I mentioned to the Minister. The matter is serious and I have taken serious note of it and I have also called for a meeting on the subject on Monday at 3 p.m.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, క్వశ్చన్ అవర్ నడపాలి. ఎల్.ఓ.పి.గారు అడిగిన హిందుజా అంశం గురించి కూడా మాట్లాడాలి. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో, ప్రకృతి సహకరించకపోవడం, విద్యుత్ అంశం మొదలైన అన్ని విషయాల గురించి మాట్లాడడానికి ప్రభుత్వానికి కూడా అవకాశం యివ్వాలి. దయచేసి పెద్దల సభలో ఈ రోజు క్వశ్చన్ అవర్ జరగాలి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఛార్జీలను ఉపసంహరించుకుంటున్నట్లుగా ప్రభుత్వాన్ని సభలో ఒక ప్రకటన చేయమనండి. ఏప్రిల్ ఒకటవ తారీఖునుంచి అదనంగా విద్యుత్ సర్ ఛార్జీలను పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. వాటిని కూడా ఉపసంహరించుకుంటామని చెప్పమనండి. తమరు దీనిపై చర్చకు అనుమతిస్తామని చెబుతున్నారు. ఈ రాష్ట్రానికి చాలా రాబడి ఉంది. ఈ అంశంపై సభలో చర్చ పూర్తయ్యే వరకూ ఎటువంటి పెంపుదల చేయడం జరగదని ప్రజలకోసం ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. విద్యుత్ ఛార్జీలను తగ్గించి ప్రజలపై భారాన్ని తగ్గించమని చెప్పండి.

MR. CHAIRMAN: Leader of the House, Mr. Ramachandraiah Garu..

SRI C. RAMACHANDRAIAH (అసెంబ్లీ) : In the Legislative Business, the motion of thanks on Governor's Address stands on priority. It takes precedence. Government has agreed for a structured discussion on this critical issue. Let them give a couple of days, we will come out with a statement and there will be a structured discussion where you can make your own suggestions and the Government will take its decision. నిన్నంతా

సమయం వృథా అయింది. కాబట్టి దయచేసి క్వశ్చన్ అవర్ కంప్లీట్ అవడానికి సహకరించాలని వారికి చెప్పండి. Later, let us pay our respects to the Governor.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ సభలో అన్ని రకాలుగా మేము ప్రభుత్వానికి సహకరిస్తున్నాము. గత సమావేశాలలో కూడా ఆ సభలో చర్చ జరుగకపోయినా ఈ సభలో చర్చను జరిపాము. ఈ సభలోనే ముఖ్యమంత్రిగారు గత సమావేశాలలో బడ్జెటుపై ప్రసంగించడం జరిగింది. ఆ సభలో అది జరుగలేదు. అందుచేత సభ జరగడానికి మేము ఎప్పుడూ సుముఖంగానే ఉంటాము. అయితే, అత్యంత బాధాకరమైన అంశం, విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారు. కనీసం శాసనమండలిలోనైనా ఈ అంశంపై చర్చ జరిగి వారికి న్యాయం జరుగుతుందేమోనన్న ఆశతో ప్రజలున్నారు. కాబట్టి మేము ప్రభుత్వాన్ని ఏమి డిమాండ్ చేసున్నామంటే, రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా అనేక రకాల రాబడులున్నాయి, విద్యుత్ ఛార్జీలపై వచ్చే రాబడిని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. మధ్యతరగతి ప్రజలకు ఈ అదనపు ఛార్జీలు ఎంతో భారమయ్యే ప్రమాదముంది. దీని ప్రభావం విద్యాసంస్థలు, ఆసుపత్రులు, పరిశ్రమలన్నింటిపై పడుతుంది. కాబట్టి పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకుంటున్నట్లుగా ప్రభుత్వాన్ని ఒక ప్రకటన చేయమనండి. రాష్ట్ర ప్రజలంతా సంతోషిస్తారు. దానివల్ల కాంగ్రెస్ పార్టీకి కూడా లాభం చేకూరుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : నిన్ననే మీరు నోటీసు ఇస్తే బాగుండేది కదా! దేనికైనా కనీసం 24 గంటల సమయం కావాలి కదా!

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఎందుకు పెంచవలసి వచ్చిందో మేము అడగడం లేదు. ఆ పెంచిన ఛార్జీలను మేము తగ్గించమని అడుగుతున్నాము. దానికి ప్రిపరేషన్ అవసరం లేదు. ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకోవచ్చు.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి కూడా ఒక అవకాశం ఇవ్వమని చెప్పండి. ఆ అవకాశం ఇవ్వకుండా ఇప్పుడే మీరు నిర్ణయం తీసుకోండని అంటే అది సాధ్యం కాదు. You are talking of a subject on which you have no stand at all. Our Government is totally rational. Government has got the responsibility to provide the governance. We know how to discuss among ourselves. We will arrive at a decision. Once a decision is taken, it will bind everybody.

(శ్రీ దాడి వీరభద్రరావు గారు మరియు ఇతర ప్రతిపక్ష సభ్యులు వారి స్థానాలలో లేచి నిలబడి సభలో విద్యుత్ ఛార్జీల పెంపుదలపై చర్చకోసం పట్టుబట్టసాగారు.)

MR. CHAIRMAN: You have given enough attention for this issue. Enough is enough. Yesterday itself I have asked you to give a notice. If you had given the notice, I could have prevailed on the Government to give a statement today. You didn't do that.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి (ఆత్మకూరు) : అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ ప్రతిపక్షసభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నది ఏమిటంటే, సభ్యులందరికీ లెజిస్లేచర్ ప్రొసీజర్స్ తెలుసు. వాయిదా తీర్మానంపై చర్చించి అప్పటికప్పుడు సమాధానం చెప్పడమనేది ఉండదు. వారికున్న అభిప్రాయాన్ని వాయిదా తీర్మానం ద్వారా తమరి దృష్టికి తీసుకురావడం జరిగింది. తమరు వాటిని నిరాకరిస్తూ ప్రభుత్వానికి ఒక డైరక్షన్ ఇవ్వడం జరుగుతోంది. ప్రాపర్ ఫార్మాట్‌లో వారు ప్రశ్న అడిగినప్పుడు, తమరు సమయం ఇచ్చినపుడు ఏ విషయమైనా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ విషయాన్ని అనేక మార్లు చెప్పడం జరిగింది. ఇప్పుడు కూడా చెబుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ఏ విషయంలో కూడా వెనుకకు పోయేది లేదు. వారు అడిగిన ప్రతి ప్రశ్నకు ధీటుగా సమాధానం చెప్పడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

10.20AM

కాబట్టి మీరు ప్రాపర్ ఫార్మాట్‌లో అడగమనండి. మీరు సమయమివ్వండి, అవకాశమివ్వండి, దాని ప్రకారం మేము సమాధానం చెప్పడానికి మా ఫ్లోర్ లీడర్ శ్రీ సి. రామచంద్రయ్య గారు ఏవిధంగా చెప్పారో, ఆ విధంగా పోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అధ్యక్షా, మా లీడర్ శ్రీ సి. రామచంద్రయ్య గారు సమాధానం చెప్పిన తరువాత, నన్ను సమధానం చెప్పమని తమరు చెప్పారు కాబట్టి నేను మాట్లాడడానికి నిలబడ్డాను.

ఛైర్మన్ ః మీరు ఏదైనా సర్దుబాటు చేస్తారని అడగడం జరిగింది.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి ః నేను సర్దుబాటు చేస్తుంటే, గౌరవ ప్రతిపక్ష సభ్యులు నామీదకు వస్తే నేనేమి చేయాలి. నామీద దూకుడు ఎక్కువైంది అధ్యక్షా. తమరు నా రెస్క్యూకు రావాలి. తమరి ఆదేశానుసారం నేను మాట్లాడుతుంటే, నామీదకు దూకుడైతే, తమరు నన్ను రక్షించాల్సి వస్తుంది. అందుకని గౌరవ ప్రతిపక్ష నాయకులందరిని కోరేది ఏమిటంటే, నిన్నటి సమయం వృధా అయ్యింది, అనేక ప్రశ్నలున్నాయి. మీరు కూడా ప్రైయారిటైజ్ చేసుకొని ప్రశ్నలిచ్చారు. అలాగే మీరు ఏ ఫోరమ్‌లో ఇస్తారో, షార్ట్ డిస్కషన్ అడుగుతారా? షార్ట్ నోటీసులో అడుగుతారా? అడగండి. ఛైర్మన్ గారు సమయమిస్తే, అవకాశం ఇస్తే, దానికి ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ సభ్యులను సభను కొనసాగించమని, అలాగే ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా కాకుండా కాపాడుకోవాలని కోరుతున్నాను.

ఛైర్మన్ ః (శ్రీ ఎం .వి.ఎస్. శర్మను ఉద్దేశించి) మీరు కూడా రెండవ సారి ఎన్నికయ్యారు వినండి. నేను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అంటే బాగుండదండి. The Government is very clear on this................

శ్రీ దాడి వీరభద్ర రావు ః లేదు సార్, వారు చాలా క్లియర్‌గా ఉన్నారని, వెనక్కి వెళ్లేది లేదని అన్నారండి.

MR. CHAIRMAN: He is very clear. He said, the Government is ready to make statement tomorrow, provided if you give a notice...

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి ః అధ్యక్షా, విద్యుత్ చార్జీల మీద నేను సమాధానం చెప్పలేదు. సభలో జరిగేటువంటి ప్రొసీజర్ పైన నేను మాట్లాడాను. వారు ఏ రకమైన ప్రశ్న తీసుకువచ్చిన సమాధానం చెప్పడానికి మేము వెనక్కి వెళ్లమని చెప్పాను. శ్రీ దాడి వీరభద్ర రావు సీనియర్ సభ్యులు, వారు నాకు చాలా దగ్గరి సన్నిహితులు, వారు మళ్లీ సభలోకి రాలేదనే బాధ వారిలో పెట్టుకొని వారు మా మీదకొస్తే ఎలా అధ్యక్షా, ఎక్కడో జరిగిన పొరపాటుని మా మీద రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు. అలా రుద్దొద్దు అధ్యక్షా.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, మా పూర్వ స్నేహాన్ని అయినా దృష్టిలో పెట్టుకొని చార్జీలను తగ్గిస్తామని చెప్పమనండి. ఆర్థిక మంత్రి వర్యులకు బ్రహ్మాండంగా జేజేలు పలుకుతారు అధ్యక్షా. విద్యుత్ చార్జీల మీద వచ్చే రాబడినంతా వేరే దాని మీద భరించి, విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారితో చెప్పించమనండి. ఇది చాలా ముఖ్యమైన విషయం, అడ్‌జర్న్‌మెంట్ మోషన్ అనేది కూడా ఒక ఫోరమ్, ఫోరమ్‌గా ప్రస్తావించాం. ఇది అత్యవసర ప్రాధన్యత కలిగినటువంటి అంశం.

MR. CHAIRMAN: You give a time. They will come with record and statement also.

శ్రీ దాడి వీరభద్ర రావు ః స్టేట్‌మెంట్ ఏమి ఇస్తారు. దీనికి కారణాలు చెబుతారు, ఎందుకు పెంచాల్సి వచ్చిందో చెబుతారు. అది కాదు సార్ మేము కోరేది. పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని అభ్యర్థిస్తున్నాం. వారి కారణాలు వినడానికి మేము సిద్ధంగా లేము. పెంచిన విద్యుత్ చార్జీలను బేషరతుగా ఉపసంహరించుకోవాలి.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు మరియు ఇతర శాసన మండలి సభ్యులు, పెంచిన విద్యుత్ సర్ చార్జీలను వెంటనే తగ్గించాలని, కరెంటు కోతలను ఎత్తి వేయాలంటూ నినాదాలు చేయసాగారు).

MR. CHAIRMAN: They are forcing for adjourning the House.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు మరియు ఇతర శాసన మండలి సభ్యులు, “పెంచిన విద్యుత్ సర్ చార్జీలను వెంటనే తగ్గించాలని”, “కరెంటు కోతలను ఎత్తి వేయాలంటూ” నినాదాలు చేయసాగారు ( మైకు లేకుండా) ).

ఛైర్మన్ ః క్వశ్చన్ అవర్ లేకుండా సభను వాయిదా వేసుకొని పోవాలని ప్రతిపక్ష నాయకుల ఆలోచన ఉన్నట్టుంది.

శ్రీ యం.వి.ఎస్. శర్మ ః మేము అలా అనలేదు అధ్యక్షా, కరెంటు చార్జీలు పెంచవద్దని అన్నాం గాని, అలా అనలేదు.

ఛైర్మన్ ః కరెంటు మీద స్టేట్‌మెంట్ ఇవ్వడానికి కూడా రికార్డు అంతా స్టడీ చేసుకొని రావాలి.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి ః విద్యుత్ చార్జీలు ఈరోజుకీరోజు పెంచడం, తగ్గించడం జరిగింది కాదు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ దగ్గర ఇది జరుగుతుంది. రెగ్యులేటరీ కమీషన్ వారు ఏ విధమైన ఆదేశాలు ఇస్తారో, ఏ విధమైన తుది ఆర్డర్స్ ఇవ్వబోతున్నారో అది ప్రభుత్వానికి వచ్చిన తరువాత మాత్రమే, ప్రభుత్వం దీనిమీద స్పందించే అవకాశం ఉంటుంది. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ఇంతవరకు ధరలు నిర్ణయించకుండానే మీరు పెంచారు, మీరు తగ్గించండి అంటే, పెంచేది, తగ్గించేది మా చేతుల్లో ఎక్కడుంది అధ్యక్షా. ఈ.ఆర్.సీ. యొక్క రెకమండేషన్స్ వచ్చిన తరువాత ప్రభుత్వం యొక్క నిర్ణయం వెల్లడించడం జరుగుతుంది. దానికి ముందే ఎవరు చెప్పలేం. నిన్న ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు శాసన సభలో సభ్యుల యొక్క ఆవేదనను గమనించి వాటి మీద పరిశీలన చేసి సరైన సమయంలో సమాధానం సభముందు ఉంచుతామని చెప్పడం జరిగింది. అలాంటప్పుడు దానికి సమయం కూడా ఇవ్వాలి కదా అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యుత్‌కు సంబంధించినటువంటి శాఖ నుండి సమాచారం తీసుకొని సభకు ఇవ్వాలి. శాసన సభలో "నో కాన్ఫిడెన్స్" మూవ్ చేయడం జరిగింది. "నో కాన్ఫిడెన్స్" మోషన్ మీద గౌరవ సభాపతి గారు బి.ఏ.సి. పెడుతున్నారు. ఇవన్నీ జరుగుతున్నాయి కాబట్టి, గౌరవ సభ్యులు గమనించాల్సిన అవసరముంది. ఇప్పటికిప్పుడే అడ్‌జర్న్‌మెంట్ మోషన్ మీద చర్చ జరగాలంటే, చర్చ జరగదు అధ్యక్షా. మీరు అడ్‌జర్న్‌మెంట్ మోషన్ అలో చేయలేదు. ఎలో చేయలేని దానిమీద ఎలా చర్చిస్తారు.

ఛైర్మన్ ః రెగ్యులేటరీ కమీషన్ ముందు ఉందని చెప్పారు కదా. ఇంకా ఏమి ఉంది.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా సర్ చార్జీలు ఇప్పటికే వసూలు చేస్తున్నారు. హైకోర్టు వారు ఆల్‌రడీ స్టే ఇచ్చారు. Already, it is under implementation.

MR. CHAIRMAN: Now, let's go to Question Hour. Sri Veera Bhadra Rao garu, please put your question.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్ర రావు మరియు ఇతర శాసన సభ్యులు "పెంచిన విద్యుత్ సర్ చార్జీలను వెంటన్ తగ్గించాలని", విద్యుత్ కోతలను ఎత్తి వేయాలంటూ నినాదాలు చేయసాగారు )

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానాలు.

**హిందూజా విద్యుత్ ప్లాంటు**

ప్రశ్న నెం. 6734 (11)

**సర్వశ్రీ దాడి వీరభద్రరావు, చిగురుపాటి వరప్రసాద్, మెట్టు గోవిందరెడ్డి, ఎం.ఎల్.సిలు**

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :-

అ) ప్లాన్ ఆమోదం లేకుండా, భూ వినియోగమార్పిడి పొందకుండా హిందూజా పవర్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభించిన విషయం వాస్తవమేనా ;

ఆ) ఈ ప్లాంట్ కోస్తా క్రమబద్ధీకరణ జోన్ పరిధిలో ఉన్నదా ; పర్యావరణ అనుమతిని పొందడం జరిగిందా;

ఇ) సంబంధిత చార్జీలు, రుసుములు చెల్లించని నిర్మాణాలపై, అనధీకృత నిర్మాణాలపై తీసుకున్న చర్య ఏమిటి?

**(గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎం.మహీధర్ రెడ్డి)**

అ) అవునండీ.

ఆ) అవునండీ, భూమిలో కొంత భాగం కోస్తా, క్రమబద్ధీకరణ జోన్ (సిఆర్‌జెడ్) పరిధిలో ఉన్నది. హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌ఎన్‌పిసిఎల్) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నుండి పర్యావరణ సంబంధిత అనుమతిని పొందడం జరిగింది.

ఇ) అనధీకృత నిర్మాణాలను నిలిపివేసి, భూ వినియోగమార్పిడి కోసం దరఖాస్తును దాఖలు చేయవలసిందిగా వికె పిసిపిఐఆర్ ఎస్‌డిఏ 24-06-2011 తేదీన నోటీసును జారీ చేసింది. అంతేకాక, విశాఖపట్నం మహానగర మునిసిపలు కార్పొరేషన్ (జివిఎంసి) కూడా హెచ్‌ఎంసి చట్టంలోని నిబంధనల క్రింద నిర్మాణాలను నిలిపివేయవలసిందిగా నోటీసులను జారీ చేసింది.

2006లో ఉడా బృహత్ ప్రణాళికను మంజూరు చేయడానికి పూర్వం అంటే ; 1999వ సంవత్సరంలో పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం కోసం ఆ భూమిని తమకు కేటాయించినందున భూ వినియోగ మార్పిడి, అభివృద్ధి ఛార్జీల చెల్లింపును మినహాయించాలని కోరుతూ హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌ఎన్‌పిసిఎల్) అధికారులు ప్రభుత్వాన్ని సంప్రదించారు. హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌ఎన్‌పిసిఎల్) చేసిన అభ్యర్థన పరిశీలనలో ఉన్నది.

( అంతరాయం )

ఉ 10.30

(అంతరాయం)

(ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి విద్యుత్ చార్జీలను తగ్గించాలని నినాదాలు చేయసాగారు. )

(సభ్యులు శ్రీ పి.జె చంద్రశేఖర్ రావు "చీకటి రాజ్యం వద్దు, విద్యుత్ కోతను ఎత్తివేయాలి, విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి – సిపిఐ" అనే ప్లకార్డును అధ్యక్షస్థానం వైపు ప్రదర్శించారు. )

(సర్వశ్రీ పోట్ల నాగేశ్వరరావు, ఉల్లోళ్ళ గంగాధర్‌గౌడ్, నారదాసు లక్ష్మణరావు, చుక్కా రామయ్య, బాలసాని లక్ష్మీనారాయణ, అరికెల నర్సారెడ్డి తదితర ప్రతిపక్ష సభ్యులు వెల్‌వద్దకు వచ్చి "రైతులకు తొమ్మిది గంటలు కరెంట్‌ను ఇవ్వాలి, పెంచిన విద్యుత్ ధరలను వెంటనే తగ్గించాలి, పెంచిన సర్‌ఛార్జీలను వెంటనే తగ్గించాలని" నినాదాలు చేయసాగారు).

MR.CHAIRMAN: Now, the House is adjourned for half an hour.

(Then the House adjourned at 10.31 A.M. for half an hour)

ఉ. 11.10

**(THE HOUSE REASSEMBLED AT 11.16 A.M)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

MR.CHAIRMAN: L.C.Q. Nos. (12) 6831, (13) 6701, (14) 6717, (15) 6773, (16) 6787, (17) 6820, (18) 6777, (19) 6819, (20) 6737 are postponed at the request of the Members.

Now, I am taking up condolence motions.

## 3. సంతాప ప్రతిపాదనలు

" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ కట్టా రామచంద్రారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. "

శ్రీ కట్టా రామచంద్రారెడ్డి గారు 14-10-1920న నల్గొండ జిల్లాలో జన్మించారు. వీరు 1969-72 సంవత్సరాలలో శాసనమండలి సభ్యునిగా ఎన్నికైనారు. వీరు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2012 సంవత్సరము డిసెంబరు 22వ తేదీన మరణించారు. అప్పటికి వీరి వయస్సు 92 సంవత్సరములు.

" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ నడింపల్లి రామభద్రరాజు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నది. "

స్వాతంత్ర్య సమరయోధులైన శ్రీ నడింపల్లి రామభద్రరాజు గారు 9-11-1916న తూర్పు గోదావరి జిల్లా, కోడూరుపాడు గ్రామము, అల్లవరం మండలంలో జన్మించారు. వీరు 1946-51 సంవత్సరాలలో అప్పటి మద్రాసు రాష్ట్ర శాసనమండలి సభ్యునిగా ఎన్నికైనారు. వీరు 1952వ

సంవత్సరంలో అమలాపురం నియోజకవర్గం నుండి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు. వీరు 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. వీరు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2013వ సంవత్సరము జనవరి 5వ తేదీన మరణించారు. వీరి వయస్సు అప్పటికి 96 సంవత్సరములు.

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ మార్పు బాలకృష్ణమ్మ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ మార్పు బాలకృష్ణమ్మ గారు 20.06.1930న శ్రీకాకుళం జిల్లా, బిన్నళ మధనాపురం, మందస మండలంలో జన్మించారు. వీరు 1974-85 సంవత్సరాలలో శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. వీరు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్యకు 1967 నుంచి 2008 వరకు అధ్యక్ష కార్యదర్శిగా తమ సేవలందించారు. వీరు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2013 సంవత్సరము జనవరి 6వ తేదీన మరణించారు. వీరి వయస్సు అప్పటికి 83 సంవత్సరములు.

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి గారు 22.02.1928న మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించారు. వీరు 1965లో హైదరాబాద్ మేయర్‌గా ఎన్నికయ్యారు. వీరు రెండు పర్యాయములు శాసనసభకు మలక్‌పేట నియోజకవర్గము నుండి 1967-72 సంవత్సరంలో ఎన్నుకోబడ్డారు. వీరు 1978 సంవత్సరంలో శాసనమండలి సభ్యురాలిగా ఎన్నికై తమ సేవలందించారు. వీరు 1975లో హుడా తొలి ఛైర్‌పర్సన్‌గా నియమించబడినారు. వీరు 1979-83 సంవత్సరాలలో శ్రీ మర్రి చెన్నారెడ్డిగారి మంత్రివర్గంలో మున్సిపల్, సమాచార మరియు మహిళ శిశు సంక్షేమ శాఖల మంత్రిగా మరియు శ్రీ భవనం వెంకట్రామ్ గారి మంత్రివర్గంలో ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. వీరు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2013 సంవత్సరము ఫిబ్రవరి 3వ తేదీన మరణించారు. వీరి వయస్సు అప్పటికి 85 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కొద్దిసేపు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

***ఉ.11.20***

MR. CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table

**4. PAPERS LAID ON THE TABLE :**

1. A copy of the 35th Annual Report of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 2009-2010, as required under Section 619-A of the Companies Act, 1956, along with the reasons for delay.

2. A copy of the 38th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2011-2012, as required under Section 619-A of the Companies Act, 1956.

Now, discussion on Motion of Thanks on Governor's Address.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, నాదొక పిటీషన్ ఉంది.

MR CHAIRMAN : OK.

## 5. అర్జీల సమర్పణ

**శ్రీ చేరుపల్లి సీతారాములు:**

రాష్ట్రంలోని 23 జిల్లాలలో విద్యుత్ స్టోర్లలో దాదాపు 600 మంది కార్మికులు దిన కూలీలు ఉన్నారు. వారికి పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, ఉద్యోగ భద్రత లాంటి ఎలాంటి సౌకర్యాలు లేకుండా దీర్ఘకాలంనుంచి పనిచేస్తున్నారు. వీరు అనేక రకాల పోరాటాలు, అందోళనలు చేసిన సందర్భంలో, యాజమాన్యం వీరి

వివరాలను సేకరించి, పర్మినెంటు చేస్తామని హామీ ఇచ్చినా కూడా ఇంతవరకు అమలు జరగలేదు. వీరందరిని పర్మినెంటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ పిటీషన్‌ను అందజేస్తున్నాను. (పిటీషన్‌ను అందజేస్తున్నాను.)

**శ్రీ ఎం.వి.ఎస్.శర్మ:**

విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థకు చెందినటువంటి స్థలాన్ని పబ్లిక్ ప్రైవేటు పార్టిసిపేషన్ పేరు మీద ప్రత్యూష షిప్పింగ్ కంపెనీకి డెవలప్‌మెంటుకు ఇచ్చారు. ఒప్పందం ప్రకారం మూడు సంవత్సరాలు గడువు కూడా పూర్తయింది. దానిని రద్దు పరచి ఆ స్థలాన్ని గ్రంథాలయానికి ఇస్తే వారికి ఉన్న అర్థిక వనరులతో లైబ్రరీ భవనాన్ని నిర్మించుకోగలరు. మునిసిపల్ కార్పోరేషన్ నుంచి లైబ్రరీకి సుమారు రూ.24 కోట్లు బకాయిలు రావలసి ఉన్నాయి. వారు ఆ నిధులను విడుదల చేస్తే, జిల్లా గ్రంథాలయ సంస్థకు లైబ్రరీ ఉంటుంది. సరైన భవనము లేక పాఠకులందరూ గత మూడేళ్ళుగా లైబ్రరీ సదుపాయాలకు దూరంగా ఉంటున్నారు. తమ ద్వారా న్యాయం జరగాలని కోరుతూ ఈ పిటీషన్‌ను అందజేస్తున్నాను.

(ఆర్జీ సమర్పించారు)

## 6. స్పెషల్ మెన్షన్

**శ్రీ పి.జె. చంద్రశేఖర రావు:** మన రాష్ట్రంలో ఉన్నటువంటి అంగన్‌వాడీ కేంద్రాలలో దాదాపు రెండు లక్షల మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పనిచేస్తున్నారు. వారు గర్భిణీ స్త్రీలకు సంబంధించి, పిల్లలకు చదువునేర్పడం, వారికి పోషక ఆహార పదార్థాలను సప్లై చేయడం లాంటి కార్యక్రమాలను చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో "అమృత హస్తం" అనే కార్యక్రమం ద్వారా వారికి అదనంగా రెండున్నర గంటలు పని కాలాన్ని పెంచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఇస్తున్నటువంటి నిధులతో వారికి చాలా తక్కువ వేతనాలను ఇస్తున్నారు. వారికి వేసవి కాలంలో సెలవులు ఇవ్వాలని, వారి వేతనాలను కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో సమానంగా ఇవ్వాలనే డిమాండ్లతో అన్ని జిల్లాల వారు ది.14.03.13 నుంచి రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. అందువలన ప్రభుత్వం వారితో వెంటనే సంప్రదించి, వారి న్యాయమైన హక్కులను కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా! తమరికి నేనొక ప్రివిలేజ్ మోషన్ ను ఇచ్చాను. In fact I have to show it to all the Members as to how Mr. Durga Prasad, Judicial First Class Magistrate had insulted me. నా హక్కులకు భంగం కలిగిందని సభ్యులు కూడా భావించారు.

MR CHAIRMAN: Prima facie, I should feel but not the Hon'ble Members.

SRI **KAPILAVAI** DILEEP KUMAR (వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : Chairman Sir, ultimately I have submitted it to your kind authority for taking necessary action against Mr. Durga Prasad, Judicial Magistrate of I Class, Ranga Reddy District had insulted me in the open Court Hall by saying that 'you are above the Law'. కోర్టు ఆవరణలో ఆయన (మెజిస్ట్రేట్) చేసిన రిమార్కులన్నీ కూడా మీకు ఎన్‌క్లోజ్ చేశాను. Being a citizen I have highest regard of the Judiciary. ఆ మాటలు మన సభను, సభలోని సభ్యులను కించపరిచే విధంగా ఉన్నాయి కాబట్టి దయచేసి మీరు నా పిటీషన్‌ను స్వీకరించండి. ఒకవేళ రంగారెడ్డి జిల్లా మెజిస్ట్రేట్ దుర్గాప్రసాద్ గారి మీద చర్య తీసుకోవడానికి మీరు సిద్ధంగా లేకపోతే, రూల్సు ఒప్పుకోకపోతే, తగు చర్యలు తీసుకోవలసిందిగా నా పిటీషన్‌ను ఒక కవరింగ్ లెటరుతో Hon'ble Chief Justice, A.P. High Courtకు పంపించండి. So that, other Magistrates in the State will not pass such kind of remarks again. మా ఆవేదనను చెపుతున్నాను. మీరు మమ్మల్ని ప్రొటెక్టు చేయాలి.

MR CHAIRMAN : I will examine.

SRI KAPILAVAYI DILEEP KUMAR : I request you Sir to protect my legitimate rights. కోర్టు ఆవరణలో ఒక మెజిస్ట్రేట్ సభ్యులను కించపరచవచ్చా? మీరు తేల్చాలి సార్.

11.30a.m.

శ్రీ కె. యాదవ రెడ్డి ః అధ్యక్షా, ఫిబ్రవరి 28వ తారీఖున మన రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక రాజపత్రం వెలువడింది. దీంట్లో ఒకే తేదీతో .....

శ్రీ జూపూడి ప్రభాకర్ రావుః సార్, దిలీప్‌కుమార్ గారు he expressed his personal bad experience.

MR. CHAIRMAN: Please, sit down. This is very bad. I have already told him that I would examine that issue. But, still you are talking on the issue.

SRI JUPUDI PRABHAKARA RAO: Whether this House is afraid of Judiciary?

MR. CHAIRMAN: Now, I am not allowing anybody. Nothing will go on record. Mr. Prabhakara Rao, in the meeting I will discuss with you.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ః మీరు ఆమాట అన్నారు కాబట్టే నేను వివరాల్లోకి పోకుండా మీకు రెప్రజెంటేషన్ ఇచ్చాను. నేను జుడీషియరీ గురించే మాట్లాడడం లేదు, ఎగ్జిక్యూటివ్ గురించి కూడా విన్నవించుకుంటున్నాను. కలెక్టర్ దగ్గరికి వెళ్లినా, యస్పీ దగ్గరికి వెళ్లినా మాకు కనీస మర్యాద ఇవ్వడం లేదు. కనీసం లేచి నిలబడడం లేదు. మీరేమో ప్రొటోకాల్ అంటారు. లెజిస్లేటర్‌ను ఒక కలెక్టర్ కేర్ చేయడు, ఒక యస్పీ కేర్ చేయడు, ఇంకెందుకు సార్ మాకు ప్రివిలేజెస్?

MR. CHAIRMAN: Mr. **Dileep Kumar**, I can understand your feelings very well. Moreover, I have also given enough time to highlight your grievance. I didn't understand as to why Mr. Prabhakara Rao abruptly intervening in this matter. Please, don't discuss on this matter. Now, I am not allowing anybody on this issue.

శ్రీ కె. యాదవరెడ్డి (అసెంబ్లీ ) ః సార్, ఫిబ్రవరి 28న లా డిపార్టుమెంటు నుంచి ఒక రాజపత్రం వెలువడింది. దీనికి సంబంధించిన ఇంగ్లీష్ వెర్షన్‌లో ఒక సెక్రటరీ ఉన్నారు, తెలుగు వెర్షన్‌లో ఇంకొక సెక్రటరీ ఉన్నారు. రెండు వెర్షన్లు కూడా ఒకే తేదీతో వున్నాయి. ఒక సెక్రటరీ మారిపోయి కొత్త వ్యక్తి ఛార్జ్ తీసుకున్నారా? ఈ లోపం ఎలా జరిగింది? ఇంగ్లీష్ వెర్షన్‌లో – ఆర్.దామోదర్, సెక్రటరీ టు లా డిపార్టుమెంటు అని ఉంది. తెలుగు వెర్షన్‌లో – టి. నారాయణరెడ్డి, సెక్రటరీ టు లా డిపార్టుమెంటు అని ఉంది. తెలుగు రాక ఒకరు, ఇంగ్లీష్ రాక ఒకరు అన్నట్లుగా ఉంది. రాజపత్రంలోనే ఈవిధంగా వస్తే ఎలా? ఈ విషయాన్ని పరిశీలించమని మీరు ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, I am not allowing anybody to discussion on this subject. It is not good. I will allow you, but not in this matter. It is not the matter of District Collector or Superintendent of Police. I will allow in the case of Ministers. I will definitely allow where you are hurt unconstitutionally. Let me examine the matter. But, unnecessarily Mr. Prabhakara Rao intervening.

## 7. గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ.

శ్రీ యం.యస్. ప్రభాకర రావుః సార్, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. గౌరవనీయులైన గవర్నర్ శ్రీ ఇ.యస్.యల్. నర్సింహన్ గారు మొన్న ఎగువ మరియు దిగువ సభలనుద్దేశించి స్పష్టమైన ప్రసంగం చేశారు. వారికి ఈ సభ తరపున, ముఖ్యంగా మా కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అధ్యక్షా, గత ఐదు సంవత్సరాల నుంచి మన రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ముందుకు వెళుతోందనే విషయం మనందరికీ బాగా తెలుసు . అనేక సమస్యలున్నప్పటికీ, కిరణ్ కుమార్ రెడ్డి గారు

ముఖ్యమంత్రి అయిన తర్వాత, నీతి నిజాయితీలతో ఒక మంచి పరిపాలన అందించాలని అనేక కార్యక్రమాలు తీసుకుని, ఈ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడిన విషయం మనందరికీ తెలుసు . అధ్యక్షా, మన దేశంలో ఎన్నో రాష్ట్రాలున్నాయి, ప్రతి రాష్ట్రానికి ఒక ముఖ్యమంత్రి ఉన్నారు. కానీ ఏ రాష్ట్రం గానీ, ఏ ముఖ్యమంత్రి గానీ తీసుకోని విధంగా, మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి మన రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఒకటి కాదు, రెండు కాదు, మూడు కాదు, ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగేలా కృషి చేస్తోంది ఈ ప్రభుత్వం . ఇందిరమ్మ అమృత హస్తం, రాజీవ్ యువ కిరణాలు, ఆరోగ్య శ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంటు, జలయజ్ఞం, అభయ హస్తం, ఇందిరాక్రాంతి పథం, వడ్డీలేని రుణాలు, స్త్రీ నిధి .. ఈ విధంగా చెబుతూ పోతే ఎన్నో స్కీములున్నాయి. ఈ రాష్ట్రంలో పేద వాడు పుట్టినప్పటినుంచీ చనిపోయే వరకు, ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడు తప్పకుండా ఏదో ఒక పథకం వల్ల లాభం పొందాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. సరైన పౌష్టికాహారం లేక గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీలు, శిశువులు చనిపోవడం జరుగుతుండేది. ఈ మరణాలను నివారించడానికి, ఇందిరమ్మ అమృత హస్తం అనే పథకాన్ని ప్రవేశపెట్టి గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఉచితంగా అందజేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఇదెంత పెద్ద నిర్ణయం సార్? తల్లి/గర్భిణీ స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటాడనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వం ఇందిరమ్మ అమృత హస్తం పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో స్త్రీలను ఆదుకుంటున్న విషయం మనకందరికీ తెలుసు. ప్రభుత్వం చేపట్టిన పథకాల వల్ల పేదవాడు పుట్టినప్పటి నుంచీ చనిపోయే దాకా ఏదో ఒక విధంగా ప్రయోజనం పొందుతున్నాడని నేను చెబుతున్నాను.

శిశువు పుట్టిన తర్వాత టీకాలు ఇప్పించాలి . ఆ టీకాలను కూడా ప్రభుత్వమే ఉచితంగా ఇస్తోంది. టీకాలే గాకుండా వాటికి సంబంధించిన బూస్టర్ డోసులను కూడా ప్రభుత్వం ఉచితంగా ఇస్తోంది. ప్రైవేటుగా ఈ డోసులను తీసుకోవాలంటే ఒక్కొక్క దానికి రూ.400ల నుంచి రూ.500 ల వరకు ఖర్చు అవుతోంది. అటువంటి దాన్ని కూడా ప్రభుత్వం ఉచితంగా ఇస్తోంది. మరి శిశువు పెద్దయిన తర్వాత స్కూలుకెళ్లి చదువుకోవాలి, కాన్వెంట్ ఎడ్యుకేషన్ కావాలి. క్వాలిటీ ఎడ్యుకేషన్ కావాలంటే ఎంతో డబ్బు అవసరం ఉంటుంది. కానీ ప్రభుత్వం పేదవారి కోసం ఫ్రీ ఎడ్యుకేషన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. పేద పిల్లల తల్లిదండ్రులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా ఆ పిల్లలందరికీ ఈరోజు క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇస్తున్నాం . ఎడ్యుకేషన్ మాత్రమే గాకుండా వారికి అవసరమైన పుస్తకాలను కూడా ఉచితంగా ఇస్తున్నాం . వాళ్లు వేసుకునే యూనిఫార్మ్స్ కూడా ఉచితంగా ఇస్తున్నాం, స్కూల్‌కు వెళ్లడానికి ట్రాన్స్‌పోర్టేషన్ సదుపాయం ఉచితంగా ఇవ్వడం జరుగుతోంది. ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను. అన్ని రంగాలలో పేదవాళ్లను ఈ ప్రభుత్వం ఆదుకుంటోందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. స్కూల్ ఎడ్యుకేషన్ అయిన తర్వాత పిల్లవాడు కాలేజీకి వెళ్లాలి. ఇంటర్మీడియేట్ తర్వాత ఇంజినీరింగ్ లేదా డాక్టర్ కోర్సు చేయాలంటే లక్షల రూపాయలు ఖర్చు చేయవలసి ఉంటుంది. దానికి కూడా ప్రభుత్వం ఫీజు

రీయింబర్స్‌మెంటు అనే పథకాన్ని పెట్టి వాళ్లకు ఉచితంగా ఉన్నత వృత్తి విద్యను అందిస్తోంది. పుట్టినప్పుడు ఫ్రీగా పౌష్టికాహారం, స్కూల్ ఎడ్యుకేషన్ ఫ్రీ, యూనిఫార్మ్స్ ఫ్రీ, పుస్తకాలు ఫ్రీ, కాలేజీ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ మరియు డాక్టర్ కోర్సులకు ఫీజు రీయింబర్స్ చేస్తున్నాం. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగం కావాలంటే, దానికి రాజీవ్ యువ కిరణాలు అనే పథకాన్ని తీసుకొచ్చారు. వాళ్లకు ఓరియంటేషన్ ప్రోగ్రాము పెట్టి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఉద్యోగం వచ్చిన తర్వాత, కులాంతర వివాహం చేసుకుంటే ప్రోత్సాహకాలు ఇస్తున్నాం, దాన్ని రూ.30వేల నుంచి రూ.50వేలకు పెంచి ఇస్తున్నాం . వృ ద్ధాప్యం వచ్చిన తర్వాత వాళ్లకు ఓల్డేజ్ పెన్షన్స్ ఇస్తున్నాం . ఇక ఈ రాష్ట్రంలో పేదవాళ్లకు కావలసింది ఏముంది సార్? ప్రతి విషయంలో కూడా ప్రభుత్వం చొరవ తీసుకుని డెవలప్‌మెంటు చేస్తోంది. ఇవన్నీ ఒక వైపయితే – ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. ఎప్పుడూ ఏ రాష్ట్రంలో కూడా తీసుకోని నిర్ణయం మన ముఖ్యమంత్రి గారు bold గా తీసుకున్నారు. Yes, we feel proud to be a congress leader, we feel proud to be a congress man. దేశంలో ఎక్కడా లేని విధంగా మన ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుని యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించారు. దీని వల్ల ఈరోజు రాష్ట్రంలో దళితులు ఎంతో సంతోషపడుతున్నారు . లక్షలాది మంది దళితులకు ఈ సబ్‌ప్లాన్ వల్ల లాభం కలుగుతుంది. ప్రతి పైసా వారికి చెందుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, దళితులంతా సమానంగా ఉండాలనే ఉద్దేశ్యంతో స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఆరోజు ఒక మంచి విజన్‌తో ఈ సబ్‌ప్లాన్‌ను తీసుకొచ్చారు. అప్పుడు ప్లానింగ్ జరిగింది, ఎలోకేషన్ జరిగింది గానీ ప్రాపర్ యుటిలైజేషన్ మాత్రం జరగలేదు. ఆ యుటిలైజేషన్ ప్రాపర్‌గా కాలేదు కాబట్టి, ఈ పైసలన్నీ డైవర్ట్ అయిపోతున్నాయి కాబట్టి, దీనికి చట్టబద్ధత కల్పిస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకొని ఒక చట్టం తీసుకరావడం ఎంత గొప్ప విషయమో మనందరికీ తెలుసు .

సార్, ప్రక్కన కూర్చున్న మిత్రులు విద్యుత్ గురించి చెబుతున్నారు. ఈ పరిస్థితికి ఎవరు కారణం? వాళ్లు పది సంవత్సరాల పాటు అధికారంలో వున్నా, ఒక విజన్, ఒక ప్లానింగ్ లేకపోవడం వల్ల ఈరోజు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిషన్‌ను ఎవరు ఏర్పాటు చేశారు సార్? వాళ్ల ప్రభుత్వంలోనే ఏర్పాటు చేశారు. ఏ ఉద్దేశ్యంతో దాన్ని ఏర్పాటు చేశారు? వాళ్లు చేసిన సిఫారసులను వాళ్లే అమలు చేయవద్దంటున్నారు. డీజిల్ కాస్ట్ పెరిగింది, కోల్ కాస్ట్ పెరిగింది, లేబర్ కాస్ట్ పెరిగింది, అన్ని రకాలుగా రేట్లు పెరిగినా , మీరు పెంచొద్దు, మీరు పెంచడానికి వీలు లేదు, మేము ఒప్పుకోమంటే ఎలా? వారికి ఆరోజు విజన్ లేదు. పవర్ జనరేషన్‌కు సంబంధించి ఆల్టర్‌నేట్‌గా ఏమైనా ఆలోచన చేశారా?

ఉ.11.40

అధ్యక్షా, విద్యుత్తు సంక్షోభంతో భవిష్యత్తు తరాలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు సోలార్ ఎనర్జీని, విండ్ ఎనర్జీని అందుబాటులోకి తీసుకురావడానికి సోలార్, విండ్ ఎనర్జీ ఉత్పత్తి దారులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం చేయడంతోపాటు, ప్రోత్సాహకాలను అందించాలని గొప్ప నిర్ణయం తీసుకొని అమలు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం క్రింద అర్హులైన పేదవారికి అవసరమైన ఆపరేషన్లను ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం చేయిస్తున్నది. ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఇప్పటివరకు దాదాపు 17 లక్షల మందికి ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరిగింది. కార్పోరేట్ ఆసుపత్రులలో దాదాపు మూడు నుండి ఐదు లక్షల వరకు ఖర్చు అయ్యే ఆపరేషన్‌కు ఈ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితం చేయించే సౌకర్యాన్ని కలుగజేసింది. కిరణ్‌కుమారి గారి ప్రభుత్వం ఒక చక్కటి విజన్‌తో, ట్రాన్సపెరెంట్‌తో, జవాబుదారీతనంతో వెళ్లుతుందనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయి.

రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సర్వీసులు ఒకే చోట అందుబాటులో లభించాలనే ఉద్దేశ్యంతో "మీ సేవ " అనే గొప్ప పథకాన్ని అమలులోకి తీసుకువచ్చింది. కుల ధ్రువీకరణ, జనన మరియు మరణ ధ్రువీకరణ వంటి దాదాపు 75 రకాల సర్వీసులను ఒకే చోట లభించే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ప్రభుత్వం నుండి ఏ చిన్న సర్టిఫికేట్ కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగలేక ప్రజలు నానా అవస్థలు పడేవాళ్లు. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు.

విద్యా రంగంలో 355 ఆదర్శ పాఠశాలలను దాదాపు రూ.3000కోట్లతో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం జరిగింది. వీటితోపాటు బాలికలకు ప్రత్యేకంగా హాస్టళ్లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఇది చాలా గొప్ప నిర్ణయమని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో ఎవరూ ఆకలితో ఉండకూడదని, పేదవారు కూడా ఒక్క పూట అయినా మంచి భోజనం చేయాలనే ఉద్దేశ్యంతో కిరణ్‌కుమార్ గారి ప్రభుత్వం కేవలం ఒక రూపాయికి కిలో బియ్యం అందించే పథకాన్ని అమలులోకి తీసుకువచ్చింది. ఈ పథకం కోసం గతంలో పంజాబు, హర్యానా రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకొనే బియ్యాన్ని సరఫరా చేసేవాళ్లు. ఇప్పుడు మన రాష్ట్రంలో పండిన బియ్యం మనకే దొరకాలనే ఉద్దేశ్యంతో ఈరోజు "మన బియ్యం" పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి మన బియ్యాన్నే తెల్ల రేషన్‌కార్డుదారులకు సరఫరా చేయడం జరుగుతోంది.

జలయజ్ఞం క్రింద తీసుకున్న 86 ప్రాజెక్టుల ద్వారా దాదాపు 97లక్షల హెక్టార్ల భూమికి సాగునీటిని అందించే అవకాశం ఉంది. దాదాపు 32లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తును ఈ ప్రభుత్వం సరఫరా చేస్తోంది. రాష్ట్రంలో విద్యుత్తు కొరత ఉన్నప్పటికీ, రైతులు బాగున్నప్పుడే రాష్టం సుభిక్షంగా ఉంటుందని, రైతులు సంతోషంగా ఉండాలని, రైతన్నలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఎంత ఖర్చు అయినా వెనుకాడకుండా ప్రక్క రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున విద్యుత్తును కొనుగోలు చేసి ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తోంది. దీని కోసం ప్రతి నెలా రు.3,000కోట్లు ఖర్చు పెడుతోంది. కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది, చేసిందే చెప్పుతుందని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం. అన్ని రంగాల వారికి ఈ ప్రభుత్వం సహకరిస్తోందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

జంట నగరాలలో త్రాగు నీటి సమస్యను తీర్చడానికి రూ.1760కోట్లు ఖర్చు పెట్టి కృష్ణా-3 వ దశ, గోదావరి-1వ దశ పథకాలను అమలులోకి తీసుకురావడానికి ప్రక్రియ జరుగుతోంది. గోదావరి మొదటి దశ పథకం పూర్తి అయితే దాదాపు 170 ఎం.జి.డి నీరు జంట నగరాలకు లభ్యమయ్యే అవకాశం ఉంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మానిఫ్యాక్చరింగ్ జోన్‌ను రాష్ట్రానికి మొట్టమొదటి సారిగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. రాష్ట్రంలో చిత్తూరు, మెదక్ జిల్లాలలో దాదాపు రూ.30,000కోట్ల ఖర్చుతో నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పాలసీ క్రింద వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేయడం జరిగింది. దీని వల్ల చిత్తూరు, మెదక్ జిల్లాలలో ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో వేలాది మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వస్తున్నాయి. గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా భర్తీ చేసేది. అవుట్‌సోర్సింగ్ విధానం వల్ల అనేక వేల మందికి నష్టం జరిగింది. ఈ ప్రభుత్వం వేలాది మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి యువకులను ఆదుకుంటున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

ఇందిరా క్రాంతి పథకం క్రింద దాదాపు 13.61 లక్షల స్వయం సహాయక సంఘాలలోని దాదాపు 1.46 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతోంది. కేవలం ఈ సంవత్సరంలోనే దాదాపు రూ.479 కోట్ల రూపాయలను స్వయం సహాయక సంఘాలకు అందించడం ద్వారా దాదాపు 5.78లక్షల స్వయం సహాయక సంఘాలకు లాభం చేకూరిందనే విషయం మనందరికీ తెలుసు. జూలై,1 2013 వ సంవత్సరం నుండి వడ్డీ లేని ఋణ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన ఋణాలపై అసలును వాళ్లు చెల్లిస్తే, ప్రభుత్వం వడ్డీని చెల్లించే విధంగా నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఈ ఘనత కిరణ్ కుమార్ గారి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుంది.

అభయ హస్తం పథకం క్రింద దాదాపు 9 లక్షల మంది వృద్దులకు ఫించన్లు అందించడం జరుగుతోంది.

జంటనగరాలలో ట్రాఫిక్ సమస్యను దూరం చేయడానికి దాదాపు రూ.14,132కోట్ల ఖర్చుతో "మెట్రో రైలు" పథకాన్ని అమలులోకి తీసుకురావడం జరుగుతోంది. జంట నగరాలలోని మూడు కారిడార్లలో దాదాపు 71 కిలోమీటర్ల మేర మెట్రో రైలును తీసుకురావడానికి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ముందుగా నాగోలు-మెట్టుగూడ మార్గంలో డిసెంబర్, 2014 నాటికి పనులు పూర్తి అయి ప్రజలకు అందుబాటులోకి రావడానికి అవకాశం ఉంది.

అదే విధంగా, దాదాపు రూ.6786 కోట్ల ఖర్చుతో నగరానికి చుట్టూ 158 కిలోమీటర్ల మేర అవుటర్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేయడం జరిగింది. అవుటర్ రింగ్ రోడ్డు మీద ఒకసారి మనం ప్రయాణిస్తే అసలు మనం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నామా లేక విదేశాలలో ఉన్నామా అనే సందేహం కలుగుతోంది. అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసిన తరువాత చాలా వేగంగా ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టం జరుగుతోంది.

(డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఆర్థిక శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారు మూడవ సారి కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. కిరణ్‌కుమార్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత చాలా విజన్‌తో అనేక కార్యక్రమాలను చేపట్టి ముందుకు వెళ్లుతున్నందుకు మేమంతా చాలా గర్వ పడుతున్నాము. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చాలా చక్కగా అన్ని విధాల, అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

చివరిగా, ఇటీవల దిల్‌షుక్‌నగర్‌లో జరిగిన బాంబు ప్రేలుళ్ల సంఘటన చాలా బాధాకరం. అభం, శుభం తెలియని అమాయకులు చాలామంది బలైపోయారు. అది ఎలా జరిగిందనే లోతు,పాతులకు పోకుండా ఆ సంఘటన జరిగిన తరువాత ముఖ్యమంత్రి గారు స్పందించిన విధానాన్ని ఎల్లప్పుడూ మనం గుర్తుంచుకోవాలి. ఆ సమయంలో ముఖ్యమంత్రి గారు ఒక సభలో ఉన్నప్పటికీ, సమాచారం తెలిసిన వెంటనే సంఘటన జరిగిన ప్రదేశానికి వారు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయడం జరిగింది. అక్కడ నుండి క్షతగాత్రలను చేర్పించిన ఆసుపత్రులకు కూడా వెళ్లి డాక్టర్లను రప్పించి వాళ్లతో మాట్లాడి వెంటనే వైద్యం అందేటట్లు చేశారు. దీనిలో గొప్ప హ్యూమన్ టచ్ మనకు కనపడుతోంది. అంతేకాకుండా, చనిపోయిన

కుటుంబానికి చెందిన ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందని ప్రకటించడం జరిగింది. ఈ విధంగా జవాబుదారీతనంతో, ట్రాన్సపెరెన్సీతో వ్యవహరించారు కాబట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

వచ్చే రోజులలో కూడా తప్పకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని భావిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.50

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి (స్థానిక సంస్థలు) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించే రెండవ వ్యక్తిగా అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగం రెండు ముఖ్య ఉద్దేశ్యాలు కలిగి ఉంటుంది. ప్రభుత్వం అనుసరించే విధాన సరళిని గురించి, అలాగే, రాబోయే సంవత్సరానికి ప్రభుత్వ ఆశయాలను, ఏమేమి చేయాలనే వాటిపై గవర్నరు గారి ప్రసంగం ఒక దిక్సూచిగా ఉంటుందనే విషయాన్ని మనం గమనించాలి. ప్రభుత్వ యంత్రాంగానికి కూడా ఇది ఒక దిక్సూచిగా ఉంటుంది.

గవర్నరుగారి ప్రసంగము అత్యంత వైవిధ్యంగానూ, ఉదాత్తంగానూ ఉంటూ, ప్రభుత్వ ఆశయాలను, ప్రజలపై ప్రభుత్వానికున్న నిబద్ధతను తెలియజేస్తుందనే విషయాన్ని కూడా మనం ఇక్కడ గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా, కిరణ్‌కుమార్ రెడ్డిగారి మంత్రివర్గం ఒక నవ శకానికి నాంది పలికిందనే దానిలో ఎలాంటి సందేహమూ లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినప్పటికీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారిలో చాలామంది పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న తరుణంలో, రిజర్వేషన్లు ఉన్నప్పటికీ లబ్ధి పొందలేని పరిస్థితుల్లో, ఒక వినూత్నమైన ఆలోచనతో ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను తీసుకురావడం జరిగింది. దీనివల్ల భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన ప్రతి కుటుంబానికీ మేలు జరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం కూడా అభివృద్ధి అయ్యేందుకు ఎన్నో రకాలుగా ఈ చట్టం ఉపయోగపడుతుంది కాబట్టి ఈ చట్టాన్ని మరియు ముఖ్యమంత్రిగారిని ఒక రోల్ మోడల్‌గా తీసుకొని దేశవ్యాప్తంగా అమలు చేయాలనే ఆలోచనతో ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందంటే, మన ప్రభుత్వం, మన ముఖ్యమంత్రిగారు, మంత్రి మండలి సభ్యులు ఎంత మంచి ఆలోచనతో భవిష్యత్తు గురించి ఆలోచన చేసి నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది కాబట్టి ఒకసారి వారిని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అలాగే, దేశంలో ఉన్న జనాభాలో దాదాపు 75 శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యమైన పరిస్థితుల్లో వ్యవసాయ రంగాన్ని అగ్రగామిగా నిలబెట్టడానికి, జాతీయ వృద్ధి రేటును, రాష్ట్ర వృద్ధి రేటును పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందనే ఆలోచనతో ఈ సారి ప్రత్యేకంగా వ్యవసాయ రంగ ప్రణాళికను కూడా తయారు చేయడం జరిగింది. దానిలో భాగంగా, 2013-14 బడ్జెట్‌తోపాటు ఈసారి వ్యవసాయరంగ ప్రణాళికను కొత్తగా ప్రవేశపెడుతున్న విషయాన్ని కూడా గమనించాల్సిన అవసరంవుంది. శీఘ్ర అభివృద్ధిని సాధించడానికి, రైతులకు మెరుగైన రాబడులు వచ్చేలా చేయడానికి ఈ ప్రణాళిక ఎంతగానో దోహదపడుతుందన్న విషయంలో ఎలాంటి సందేహమూ లేదు. అలాగే, ఈ ప్రభుత్వం రైతాంగానికి మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేస్తోంది. రైతులకు లక్ష రూపాయల వరకు వడ్డీలేని ఋణాలిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. ముఖ్యంగా, మూడు లక్షల రూపాయల వరకు పావలా వడ్డీపై ఋణాలు ఇవ్వడం కూడా ఈ ప్రభుత్వ ఘనతగా చెప్పుకోవచ్చు. రైతు కేవలం భూమిపైనే ఆధారపడకుండా, పాడిని కూడా పెంచాల్సిన అవసరంవుంది. ఒకదానికొకటి తోడుగావుంటే రైతులు అన్ని విధాల అభివృద్ధి చెందుతారనే ఆశయంతో, దాదాపు రూ.5300కోట్ల ఖర్చుతో పాల మిషన్ అనే దానిని ఏర్పాటు చేసి రాబోయే ఐదు సంవత్సరాలలో అభివృద్ధి చేయడానికి ఎన్నో చర్యలు తీసుకుంటుందన్న విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

అలాగే, భారతదేశంలో దాదాపు 112 మెట్రిక్ టన్నుల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. పాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌ను రెండవ స్థానానికి తీసుకువచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందనే విషయాన్ని తమరు గమనించాల్సిందిగా కోరుతున్నాను. మాంసం, గుడ్ల ఉత్పత్తిలో 9 శాతం వృద్ధి శాతాన్ని సాధించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. మాంసం, గుడ్ల ఉత్పత్తిలో కూడా ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టడానికి ఒక ప్రణాళికా బద్ధంగా చేస్తున్న కృషికి ఇది నిదర్శనమన్న విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది.

అలాగే, గత 11వ పంచవర్ష ప్రణాళికా కాలంలో భారత దేశంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే 8.18 శాతం వృద్ధిని సాధించడమనేది ప్రజల అభివృద్ధికి ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమనే విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. అలాగే, 2012-13 సంవత్సరానికి జాతీయ సగటు వృద్ధి రేటు కేవలం 4.96 శాతంగా ఉంటుందని అంచనా వేస్తుంటే, మన రాష్ట్రంలో మాత్రం 5.26 శాతంగా అంచనా వేసే పరిస్థితి ఉంది. దీని వల్ల కేంద్రప్రభుత్వం అనుకున్న దాని కంటే ఇంకా ఎక్కువ అభివృద్ధిని సాధిస్తున్నామనే విషయంలో ఎటువంటి సందేహం లేదు. రాష్ట్రంలో ఎన్నో రకాల ఇబ్బందులు ఉన్నప్పటికీ కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వంలోని

మంత్రివర్గ సహచరుల  సహకారం వల్ల అన్ని విధాల ముందుకు పోవడానికి అవసరమైన చర్యలు తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని  తెలియజేస్తున్నాను.

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉప ప్రణాళికను తీసుకువచ్చిన విధంగానే,  రాష్ట్రంలో అత్యధిక ప్రజానీకం కలిగిన ఇతర వెనుకబడిన వర్గాలకు కూడా ఉప ప్రణాళికను తీసుకువస్తే బాగుంటుందనుకుంటున్నాను. ఆలాగే,  మైనార్టీలలో కూడా చాలా వెనుకబాటుతనం ఉంది కాబట్టి వారికి  కూడా ప్రత్యేకమైన ఉప ప్రణాళికను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.  ఇతర వెనుకబడిన వర్గాలలో అట్టడుగు స్థాయిలో ఉన్న పేదరికాన్ని పోగొట్టడానికి గాను ఉప ప్రణాళికను తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుగా చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

12.00noon

ఎక్కడైతే స్త్రీ గౌరవించబడుతుందో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. అందుకు మన రాష్ట్రమే నిదర్శనం.  ఈ రోజు మహిళా బృందాలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసి ప్రతి బృందానికి రూ.5లక్షల రూపాయలను వడ్డీ లేని  ఋణాలను ఇచ్చే పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించిందని నేను మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 13లక్షల గ్రూపులలో కోట్లాదిమంది మహిళలు  లబ్ధి పొందుతున్నారు.  ఈ విధంగా వారు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడుతూ వారి కుటుంబాలకు చేయూతనిచ్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా నేను  మనవి చేస్తున్నాను. కాబట్టి, స్త్రీకి అన్ని రకాలుగా చేయూతనందించడంలో ఈ ప్రభుత్వం ముందుంటుందనడంలో ఎటువంటి సంశయం లేదు.  జెండర్ బేస్డ్ బడ్జెట్‌ను తీసుకువస్తే మహిళలకు మరింత ప్రోత్సాహకరంగా ఉంటుందని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న పరిస్థితులనే కాకుండా రాబోవు తరాలకు మేలు చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం   ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది.  అందులో భాగంగా నిరుద్యోగులకు బాసటగా నిలిచింది. ఇంతవరకూ ఏ ప్రభుత్వం చేయని సాహసాన్ని శ్రీ ఎన్. కిరణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల సుమారు లక్షా ఇరవై వేలమందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చే కార్యక్రమం కొనసాగుతోంది.  ఇప్పటికే 60వేలమందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది.  మరో 60వేల మందికి గాను ఉద్యోగ ప్రకటనలు ఇవ్వడం జరిగింది. ఇవన్నీ కూడా ప్రతిభ కలిగిన వారికి, ఎటువంటి అవినీతి ఆరోపణలకు తావివ్వకుండా పారదర్శకంగా  ఉద్యోగాలివ్వడం జరుగుతోంది. ప్రైవేటు రంగంలో కూడా లక్షలాది ఉద్యోగాలిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదే. అలాగే, "రాజీవ్ యువకిరణాల‘ ద్వారా  ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతోంది.  అలాగే, విద్యారంగంలో కూడా ఈ ప్రభుత్వం గురుతర బాధ్యతను నిర్వర్తిస్తోంది. పేదవారు  గతంలో పెద్ద చదువులు చదవాలంటే ఒకటికి నాలుగుసార్లు ఆలోచించి బాధపడ్డారే తప్ప నిజంగా ఆ చదువులు చదువుతామని కలలో కూడా వారు ఊహించి ఉండరు. గతంలో ఉన్న ప్రభుత్వాలు కూడా ఏదో ఒక రకంగా అయిదేళ్లు కాలం గడుపుదాము

అనే ఆలోచనలతోనే కాలం గడిపారు, కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో పేద కుటుంబాలలోని పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు, ఎన్నెన్నో ఉన్నత చదువులు చదువుకోవడం జరిగింది. ఈ విధంగా పేద కుటుంబాలను పైకి తీసుకురావడమే కాకుండా సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి తోడ్పాటు చేశారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. కాంగ్రెస్ పార్టీ విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడంలో ముందుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. భూసంస్కరణలు, బ్యాంకులను జాతీయం చేయడం, రాజభరణాలు రద్దు చేయడం వంటి ఎన్నెన్నో చారిత్రాత్మక సంస్కరణలను కాంగ్రెస్ పార్టీ చేపట్టింది.

ఈ రోజు జలయజ్ఞాన్ని ధన యజ్ఞం అని అంటున్నారు. హంద్రీనీవాలో అసలు నీళ్లే రావన్నారు. దానికి మూడుచోట్ల శంకుస్థాపనలు చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ హయాంలో మూడు అంగుళాలు కూడా పని జరగలేదు. కానీ, ఈ రోజు 12వందల అడుగుల ఎత్తులో ఉన్న కర్నూలు, చిత్తూరు, అనంతపూర్ వంటి ప్రాంతాలకు నీళ్లు వస్తున్నాయి. వరుస కరవులతో బాధ పడుతున్న ప్రాంతానికి ఎంతో ఖర్చు పెట్టి నీళ్లివ్వడం జరిగింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, ఆర్థికమంత్రిగారు కొన్ని శాఖలను ఇన్‌వాల్వ్ చేసి ఆర్థిక ఇబ్బందులకు లోను కాకుండా ప్రభుత్వ పథకాలు ముందుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో గ్రీన్ ఛానల్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో పథకాలు చేపట్టినా చెప్పుకోవడం తక్కువ, చేసేది ఎక్కువగా ఉంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వాలు కోటి వరాలని ప్రకటించారు, గానీ ఒక్కటి కూడా పూర్తి చేయలేదు. చెప్పినవి, చెప్పనివి కూడా చేస్తున్న ఘనత మా ప్రభుత్వానిదేనని తెలియచేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యులవైపు నుండి అంతరాయం)

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే కరెంటు చార్జీలు పెంచుతున్నారని అడిగినప్పుడు కాల్చి చంపిన ఘనత మీదే కదా! అలాంటి పరిస్థితిని మరచిపోయి మీరు ప్రజలను ఉద్ధరిస్తామనడం సమంజసం కాదు. మా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 7వేల మెగావాట్లు అధిక విద్యుదుత్పత్తి చేయడం జరిగింది. అధికారికంగా వ్యవసాయ కనెక్షన్లు 30లక్షలు ఉంటే అనధికారికంగా మరో 20లక్షలు ఉంటాయి. వాళ్ల ప్రభుత్వం ఉన్నప్పుడు 20లక్షల కనెక్షన్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. సుమారు 52 లక్షల వ్యవసాయ బోర్లకు కనెక్షన్లు ఇవ్వడం, అలాగే, 7 గంటలు ఉచితంగా కరెంటు ఇవ్వడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతేనని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విద్యుత్తులేక ఎన్ని చావు దెబ్బలు తిన్నామో ఎమ్ఎల్ఏగా మాకు తెలుసు. గతాన్ని కూడా ఒకసారి పరిశీలించుకోవాలి.

(అంతరాయం)

గతంలో ఉన్న ప్రభుత్వానికి దూరదృష్టి లేకపోవడం వల్లనే రాష్ట్రం ఈ రోజు చీకటిమయం అయింది. అప్పుడు గ్యాస్‌కు సంబంధించిన బిడ్‌లో పాల్గొనకపోవడం వల్లనే నేడు ఈ పరిస్థితి నెలకొంది. గతంలో ప్రైవేటు సంస్థలతో గ్యాస్ సరఫరా చేయకపోయినా డబ్బులు చెల్లిస్తామని ఒప్పందం చేసుకోవడం వల్లనే ఈ రోజు రాష్ట్రానికి ఈ విధమైన భారం పడింది. ప్రజాధనాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేయాలి, ఎలా వాళ్లకు కావలసిన వాళ్లకు ధారాదత్తం చేయాలనేదాంట్లో గత ప్రభుత్వం ముందుంటే, ప్రజా ధనాన్ని ఏ విధంగా సద్వినియోగం చేయాలనే ఆశయంతో మా ప్రభుత్వం ముందుంది. దానిని గమనించవలసిన అవసరముంది. ఏ కార్యక్రమం తీసుకున్నా పేద ప్రజానీకం కోసం, ప్రజల ఆశయాలను అన్ని రకాలుగా ముందుకు తీసుకువెళ్లడంలో ఈ ప్రభుత్వం ముందుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇంకా మాట్లాడవలసిన వాళ్లు చాలామంది ఉన్నారు. కాబట్టి, నాకు ఈ సమయాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

12.10 PM

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (అసెంబ్లీ): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంగా సభలో మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు తెలియపరచుకుంటున్నాను. గవర్నరు గారి ప్రసంగాన్ని మొట్టమొదటి పేజీలోని రెండవ పేరాలో " There is time to let things happen and time to make things happen." అనే సామెతతో ప్రారంభించారు. గవర్నరు గారి ప్రసంగాన్ని తెలుగు మరియు ఇంగ్లీషు భాషల్లో చదివిన తరువాత గవర్నరు గారు కూడా నర్మగర్భంగా ఈ ప్రభుత్వాన్ని అధిక్షేపించే పద్ధతిలో ఈ కాప్షన్ పెట్టినారా అని సందేహించవలసి వస్తున్నది. ఒకవేళ వారు ప్రభుత్వానికి వాతలు పెట్టే ఉద్దేశ్యంతోనే ఆ కాప్షన్‌ను పెట్టి ఉంటే వారికి నా అభినందనలు తెలియపరుస్తున్నాను. అంటే జరగవలసిన పనులను అట్లే జరగనీ, మనం చేయవలసిన పద్ధతిలో పనులు చేద్దామనే విధంగా ఈ కాప్షన్ ఉన్నది. అంటే రెండో విధానాన్ని మేము అవలంబిస్తూ ఉన్నామని వారు చెప్పినారు. కానీ ప్రభుత్వానికి హెచ్చరిక మాత్రం మొట్టమొదటి భాగంలో జరిగే వాటిలో మనం ప్రమేయం లేకుండా ఆ విధంగానే జరగనీ అనే విషయాన్ని నర్మగర్భంగా వారు చెప్పినందుకు వారికి ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను.

ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్‌కు సంబంధించిన విషయంలో దానికున్న బ్యాంక్‌గ్రౌండ్‌ను, వాస్తవాలను, దేశవ్యాప్తంగా లేదా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలు, ప్రయత్నాలు, పోరాటాలను మనం చరిత్రకు మసిపూసి మారేడు కాయ చేయవలసిన అవసరం లేదు. మొత్తం భారత దేశంలో ఉన్న ఏ ప్రాంతంలో కూడా ఎస్.సి., ఎస్.టి.లకు కేటాయించిన నిధులు ప్రక్కదారి మళ్లించలేదు కాబట్టి అక్కడ ఎస్.సి., ఎస్.టి.ల సబ్‌ప్లాన్‌కు సంబంధించిన డిమాండు రాలేదనే విషయాన్ని గమనించాలి. ఎస్.సి., ఎస్.టి.లకు కేటాయించిన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ నిధులను కేరళ, తమిళనాడు మరియు వివిధ

రాష్ట్రాలు  నూటికి 99 శాతం అమలు చేయడం మనం చూశాము.  కానీ దురదృష్టవశాత్తూ, మన రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీలు ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన నిధులను అనధికారికంగా సెజ్‌ల పేర్లు చెప్పి కేటాయింపులు యిచ్చి వాటిని ఖర్చు చేయకుండా వాటిని  దారి మళ్లించడం జరిగింది.  మన రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి.లకు చేసిన పాపం వల్ల, అన్యాయం వల్ల  మేధావులు మరియు  వామపక్షాలు చేసిన పోరాటాల ఫలితంగా ఈ ప్రభుత్వాన్ని గత్యంతరం లేక బోనులో నిలబట్టిన నేపధ్యంలో ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ రావడం జరిగిందనే విషయాన్ని  గవర్నర్ గారి ప్రసంగంలో ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌ను ప్రభుత్వం  ప్రత్యేకించి కనిపెట్టి ఆకాశం నుంచి తీసుకువచ్చి వారిని ఉద్ధరించడానికి  పెట్టామనే విషయాన్ని దురదృష్టవశాత్తూ సత్యదూరమైందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, రూ. 25 వేల కోట్ల ఎస్.సి., ఎస్.టి. నిధులు ప్రక్కదారి పట్టాయనే  విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలోనే ప్రకటించారు. ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ లేకపోయినట్టయితే,  ఆ నిధులు ప్రక్కదారి పడుతున్నాయని, దానిని  నివారించడం కోసం ప్రజలు, మేధావులు చేసిన ఉద్యమాలకు ప్రతిస్పందించి ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపధ్యంలో దానిని ప్రజలు, ప్రతిపక్షాలు అందరూ ఆహ్వానించడం జరిగింది.  ఆ మేరకు దానిని పరిమితం చేయాలే కానీ ఇదేదో వారి స్వంతం అయినట్లుగా, ఎక్కడా లేనట్లుగా, వారి మనసులోనుంచి వచ్చినట్లుగా వారు భావించడం, అది వాస్తవాలను మరుగున పరచడానికి  అవకాశముందని నేను మనవి చేస్తునాను.

(అంతరాయం)

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి తమరి ద్వారా  నేను మనవి చేసుకునేదేమంటే నా ప్రసంగం అయిన తరువాత ఖండించమనండి. You take the opportunity of condemning my wrong statement, if any.

(అంతరాయం)

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు :  ఎస్.సి., ఎస్.టి.ల కంటే  కూడా వెనుకబడి ఉన్నారని మైనారిటీలకు సంబంధించిన సబ్‌ప్లాన్‌పై  కూడా చర్చ జరిగింది. అదే విధంగా, సుమారు 54 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు సంబంధించిన సబ్‌ప్లాన్‌కు సంబంధించి గత సభ లలో జరిగిన చర్చలలో ప్రభుత్వం స్పందించి వాటిని కూడా పరిశీలిస్తామని యిచ్చిన హామీలలో  గవర్నరు గారి ప్రసంగంలో మైనారిటీలు, వెనుకబడిన తరగతులకు సంబంధించి ఒక మార్గదర్శకత్వాన్ని ప్రభుత్వానికి ఇచ్చి ఉన్నట్లయితే గవర్నర్‌గారి ప్రసంగం విశాల హృదయంతో  ప్రజలందరి మన్ననలు చూరగొని ఉండేదని,  ఆ విధంగా

లేకపోవడం వల్ల గవర్నర్‌గారి ప్రసంగానికి ఉండవలసిన శోభ, ప్రత్యేకత కొరవడిందనే విషయాన్ని నేను తమరి ద్వారా సభకు మనవిచేస్తున్నాను.

అత్యంత ప్రధానమైన వ్యవసాయరంగంపై గవర్నరుగారి ప్రసంగంలో ఏమి ఉన్నదో పరిశీలించినట్లయితే, మన రాష్ట్రంలో నేటికీ గ్రామీణ ప్రాంతాలలో 64 శాతం మంది అధారపడి జీవిస్తున్న పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో మన వాటా ఎందుకు తగ్గిపోయింది? ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి మాట్లాడుతూ, తగ్గిపోయిన 1.9 శాతానికి కూడా అభివృద్ధి వచ్చిందని చెప్పారు. వ్యవసాయరంగంపై ఖచ్చితమైన శాస్త్రీయ అవగాహన లోపించిందనే విషయాన్ని ఈ సందర్భంగా మనం గుర్తుపెట్టుకోవాలి. జాతీయస్థాయిలో వ్యవసాయ రంగంలో పెట్టుబడులు తగ్గిపోతున్న క్రమంలో, వ్యవసాయాధారిత రాష్ట్రం అయిన మన రాష్ట్రంలో 2011-12 మరియు 2012-13 వ సంవత్సరంలో పెట్టిన పెట్టుబడులను మనం పరిశీలించి చూసినట్లయితే, సేవారంగంలో పెట్టిన పెట్టుబడులు, బ్యాంకు రుణాలు సగం మాత్రమే మిగతా రంగాలలోఉన్నాయి. దానిలో సగం పెట్టుబడులు మాత్రమే వ్యవసాయరంగంలో ఉన్నాయి. వ్యవసాయ రంగానికి ఇచ్చిన రూణాలు, సేవా రంగానికి ఇచ్చిన రుణాలు మరియు పారిశ్రామిక రంగానికి ఇచ్చిన రుణాలను పరిశీలించినట్లయితే, వ్యవసాయ రంగంపై తీవ్రమైన నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనపడుతున్న నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని అక్కున చేర్చుకున్నామనేటటువంటి ఆలోచనగానీ, ప్రవచనాలుగానీ దీనిలో పెట్టినంత మాత్రాన వాస్తవాలు, గణాంకాలు ఆమోదించవనే విషయాన్ని తమరి ద్వారా సభకు మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రంలో 40 లక్షలమంది కౌలుదారులున్నారు. కానీ, ప్రభుత్వం వారిని రిజిస్టర్ చేస్తే కేవలం 16 లక్షలమంది కౌలుదారులు మాత్రమే రిజిస్టరయ్యారు. వారిలో కేవలం రెండు 2 లక్షలమంది కౌలుదారులకు మాత్రమే రుణమాఫీ పథకాన్ని వర్తింపజేశారు. కౌలుదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఈ రకమైన వైఖరిని అవలంబిస్తూ వ్యవసాయరంగానికి సంబంధించి మేము చాలా ఆదర్శవంతమైన విధానాన్ని అమలు చేస్తున్నామని చెబుతున్నారు. కానీ, నేడు దిక్కుతోచక అన్నదాత అలమటిస్తూ, ఆత్మహత్యలకు పాల్పడడం, కిడ్నీలు అమ్ముకునే పరిస్థితి ఉంది. గవర్నర్ గారి ప్రసంగం ఆత్మవిమర్శపూరితంగా ఉండి, మార్గదర్శకంగా ఉండి ఉంటే బాగా ఉండేదనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.

కోటి ఎకరాలు, లక్ష కోట్లు అనే నినాదంతో 86 ప్రాజెక్టులతో దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. రాజశేఖరరెడ్డిగారు జలయజ్ఞం పథకాన్ని ప్రకటించడం జరిగింది. ఆరోజు ప్రతిపక్షాలు, మేధావులు ఈ రకమైన ప్రణాళిక మంచిది కాదని వెనుకబడిన ప్రాంతాలకు, మెట్ట ప్రాంతాలకు ప్రాధాన్యతనిచ్చి ప్రధానమైన ప్రాజెక్టులపై దృష్టిని కేంద్రీకరించి దశలవారీగా ప్రాజెక్టు పనులను చేపట్టినట్లయితే మంచిదని

చెబితే, ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంగానీ, ప్రభుత్వం గానీ " మేము అల్లా ఉద్దీన్ అద్భుతదీపం చేసి చూపిస్తాం, కోటి ఎకరాలకు నీరందిస్తామని" ప్రజలకు చెప్పడం జరిగింది. "జలయజ్ఞం ధనయజ్ఞంగా మారిందనే" విషయాన్ని నేడు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న చిన్నపిల్లవాడు కూడా గుర్తించే పరిస్థితి ఉంది.

2.20PM

"క్విట్ ప్రో కో" ప్రోగ్రాములు అరేంజ్ చేసుకోవడం, కాంట్రాక్టులు చేయడం, అడ్వాన్సులు పేమెంట్ చేయడం, వారితో పెట్టుబడులు పెట్టించుకోవడం, ఈ రకమైన గందరగోళంతో ఆనాడు ఉండేటువంటి అధికారులు, మంత్రి వర్యులు, జైళ్లు-బెయిళ్లతో గొల్లుమంటున్న పరిస్థితుల్లో గవర్నర్ గారి ప్రసంగం అవినీతిని ఖండించేటువంటి పరిస్థితి గాని, అవినీతిని ఆపేటువంటి మార్గాలను గాని, ఏ విధమైనటువంటి ప్రాతిపదిక లేకుండా, అవినీతిని కొనసాగించేటువంటి పద్ధతుల్లో "Let the things happening" అనేటువంటి పద్ధతి మొట్టమొదట ఏదైతే నేను చెప్పానో, ఆ "Let the things happening" అనేటువంటి పద్ధతిలోనే అవినీతి, అంధకారం, బంధుప్రీతి అలాగే కొనసాగనివ్వండి, మనం చేయదలచుకున్నదేమో చేద్దామనే క్యాప్షన్ ఏదైతే ఉన్నదో, ఇది ఆ క్యాప్షన్ పద్ధతుల్లో ఉన్నది. సాంఘీక సంక్షేమ శాఖలో నిధులు, విధులు, కర్తవ్యాల విషయాలు చూసినట్లైయితే, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యుత్ పైన విధానం ఏమైనా ఉన్నదా? అని చూస్తే మొత్తం గవర్నర్ గారి ప్రసంగంలో విద్యుత్ విధానంలో ఉన్నటువంటి కష్టాలను ఏకరవు పెట్టారే గాని, పరిష్కారాలకు సంబంధించినటువంటి సూచనలు ఏవైతే ఉన్నాయో, గాలితో వచ్చేటువంటి విద్యుత్‌కు రూ.1000.00 కోట్లు కేటాయిస్తున్నామని చెబుతున్నారు, ఇది అత్యంత హాస్యాస్పదమైన విషయంగా మనవి చేస్తున్నాను. ప్రణాళిక, చట్టం, ప్రొసెస్, విధానం ఏమీ లేనప్పటికీ, వెయ్యి కోట్లు కేటాయించామని చెబితే ఎవరు చెవిలో పువ్వులు పెట్టడానికనే విషయాన్ని ప్రజలు సులభంగా అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. Windకు సంబంధించినటువంటివి అన్నీ మూలనపడి ఉన్నాయి. వాటిని పునరుద్ధరించలేమని మేధావులైనటువంటి ఇంజనీర్లు చెబుతున్నప్పటికి పట్టించుకోనటువంటి పరిస్థితి ఉంది. ఈ విద్యుత్‌కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవస్థాపిత సామర్థ్యం 77 వేల మెగా యూనిట్లు ఉన్నప్పటికీ, వర్షాలు కురవకపోవడంతో జలాశయాలు నిండుకున్నాయి, జల విద్యుత్ తక్కువైంది అని చెబుతున్నారు. ఇదేమైన వ్రాసి ఇచ్చారా అధ్యక్షా, వరుసగా రిజర్వాయర్‌లో నీరు నిలువ ఉంటుందని, నీరు రాకుండా జలాశయాలు నిండకపోతే ప్రత్యమ్నాయంగా ఏవిధమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి ఆ మాత్రం ముందుచూపు ఉండదా? విద్యుత్ అత్యంత ప్రాథమికమైన అవసరమైన నేపథ్యంలో దాని గురించి ముందస్తు ఆలోచన లేకుండా, వరుణ దేవుడు కరుణించకపోవడంతో జలాశయంలో నీలు నిలువ లేకపోవడంతో విద్యుత్ అక్కడి నుండి, ఇక్కడి నుండి కొంటున్నామని ఊరడింపు మాటలు చెబుతున్నారు. ఈ ఊరడింపు మాటలు చెమటలు కారుస్తూ పరీక్షలు వ్రాస్తున్నటువంటి పిల్లాడి దగ్గరకు పోయి చెబితే అలాగే పొట్టకు వచ్చినటువంటి పంట ఎండిపోయి

కళ్లలోంచి కన్నీళ్లు కారుస్తున్న రైతు వద్దకు వెళ్లి చెబితే ఆక్రోశంతో వారు ఊరుకునేటువంటి పరిస్థితి లేదు. అప్పు తీసుకువచ్చి పరిశ్రమలు పెట్టి నెలవారి వాయిదాలు కట్టకపోవడంతో బ్యాంకు వారు వచ్చి కంపెనీకి తాళాలు వేసుకోవడం వల్ల దాదాపుగా రెండు లక్షల కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూతపడడం వల్ల అయిదు, ఆరు లక్షల మంది కార్మికులు రోడ్డున పడడం జరిగింది. విద్యుత్ అనేది లేకుండా నాగరికతకి ఎలాంటి నిర్వచనం చెప్పలేనటువంటి నేటి ప్రత్యేక పరిస్థితుల్లో, అఖిలపక్ష సమావేశం కూడా ఏర్పాటు చేయమని ఎన్నో మార్లు చెప్పడం జరిగింది, మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. మేము ఏదైనా చెబితే, మీరు ఎర్ర జెండాలు పాతుతారు, వచ్చే వాటిని రానివ్వరని మాట్లాడుతారు. కాని మా దగ్గర ప్రత్యామ్నాయ మార్గాలున్నాయి, ఇంజనీర్లున్నారు, మేధావులున్నారున్నారని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం వినలేదు. 2004-09 సంవత్సరంలో శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి సమయంలో రూ.15,000.00 కోట్లు దాచిపెట్టి, బయటకు వెళ్లి అనవసరమైనటువంటి విద్యుత్‌ను కొని రూ.15,000.00 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నెత్తిన పెట్టి పోయారు.

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి : విద్యుత్ ఇవ్వకపోతే, ఒక బాధ, ఇస్తే ఒక బాధ.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : ఎన్నికలు రాగానే ఉచితంగా ఇచ్చి, ఇప్పుడేమో అధనపు చార్జీలని, సర్ చార్జీలని, మూడేళ్ల క్రితం, ఐదేళ్ల క్రితం వాడుకున్నవని ఒక చేత్తో చెంప మీద పెళ్లుమని కొట్టి, రెండవ చేత్తో చేతి రుమాలుతో కన్నీరు తుడవడం కాంగ్రెస్ పాలసీ అయితే, అదే గవర్నర్ ప్రసంగం యొక్క మార్గదర్శకమైతే మన రాష్ట్ర ప్రజానికం యొక్క దురదృష్టం కంటే మరొకటి లేదని చెబుతున్నాను. 1956లో మన రాష్ట్రం ఏర్పడినప్పుడు మొత్తం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 6 లక్షలు ఉన్నది. ఈరోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క జనాభా దాదాపుగా 8, 9 కోట్లకు పెరిగినటువంటి నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య ఎంత ఉండాలనే విషయం మీద రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత లేదు. దురదృష్టావశాత్తు ఈరోజున మేము అడిగినటువంటి ప్రశ్నకు సమధానం చెబుతూ, అవుట్ సోర్సింగ్‌లో 37 వేల మంది, ఇంకోదానిలో 34వేల మందని చెబుతున్నారు. ఇదే రాష్ట్ర ప్రభుత్వం తను ప్రకటించినటువంటి డైరీలో 5,50,000 మంది నాన్ రెగ్యులర్, టెంపరరీ సర్వీసుల్లో పని చేస్తున్నారని చెప్పారు. 5,50,000 మందికి సంబంధించిన వారి భవిష్యత్ మీద, రెగ్యులరైజేషన్ మీద, వేతనాల మీద కమీషన్‌లు వేస్తారు, జీ.ఓ.లు ఇస్తారు. కాని ఒక్కటి కూడా అమలు జరగడం లేదు. 62 మినిమమ్ వేజెస్ సెక్టార్లు ఉన్నాయి. 62 సెక్టార్లో, 42 సెక్టార్లకు సంబంధించిన జీ.ఓ.లు హైకోర్టులో స్టే మీద ఆగిపోయి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం వాటిని వెకేట్ చేయించే పరిస్థితిలో కూడా లేదు. తెలంగాణ ప్రాంతంలో 8 లక్షల మంది మహిళలు వ్యవసాయం తరువాత అత్యంత ప్రధానమైన జీవన ప్రక్రియగా భీడీ కార్మికులు పని చేస్తున్నారు. జీ.ఓ.నెం.40 ప్రకారంగా వెయ్యి బీడీలకు రూ.130/-లు ఇవ్వాలని ఇచ్చినప్పటికీ, ఏమైందో, ఏమో తెలియదు కాని అదే ప్రభుత్వం జీ.ఓ.నెం.41 విడుదల చేసి రూ.100/- తో సరిపెట్టుకోమని

తెలిపారు. ఆ రకంగా ఎనిమిది లక్షల మంది ఆడపడుచుల నోట్లో మట్టి కొట్టింది ఈ ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం భీడీ యజమానుల చేతిలో పావుగా మారిపోయి, కార్మికుల యొక్క జీవితాలు ఎడారి పాలు చేస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. కార్మిక శాఖ గాని, ఏ శాఖను చూసినా కూడా Exploitersకి facilitate చేసేటువంటి సంస్థలుగా మారిపోయాయి. అలా ఏ శాఖకు వెళ్లినప్పటికీ కార్మికునికి న్యాయం జరిగేటువంటి పరిస్థితి లేదు. అది యజమానుల చేతుల్లో జేబు సంస్థలుగా మారిపోయేటువంటి పరిస్థితి ఉన్నది. దురదృష్టావశాత్తు గవర్నర్ గారి ప్రసంగంలో కార్మికుల గురించి, రైతుల గురించి గాని, మహిళల గురించి గాని, మైనార్టీల గురించి గాని, deprived సెక్షన్స్ గురించి గాని ఏమి లేకుండా, రాష్ట్ర ప్రభుత్వం వ్రాసి ఇచ్చినటువంటి ఒక దండకం మీద చూడకుండా, చదవకుండా గవర్నర్ గారు సంతకం చేసి రాష్ట్ర ప్రజలని తీవ్ర నిరాశ-నిస్పృహలకి గురి చేశారు. రాష్ట్రానికి ప్రథమ పౌరుడైనటువంటి గవర్నర్ గారి ఎడల అత్యంత గౌరవ ప్రతి పత్తులతో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మా తరపున, మా పార్టీ తరపున మనవి చేస్తున్నది ఏమిటంటే విధానాలు మార్చుకోని, ప్రజలను విశ్వసించండి, ప్రజానుకూలమైనటువంటి విధానాలతో రండి అప్పుడు మాత్రమే ప్రజలు మిమ్మల్ని ఆమోదించడం జరుగుతుంది. లేదా ఫలతాలు మీరు ఊహించిన దానికి బిన్నంగా ఉంటాయి. ఆ తరువాత చేతులు కాళాక ఆకులు పట్టుకున్న చంధంగా మీరు బాధపడద్దని ఈ సందర్భంగా మనవి చేస్తూ, నాకు కల్పించినటువంటి ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ 12.30

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. ఈ గవర్నర్ గారి ప్రసంగం గతంలో కన్నా భిన్నంగా చాలా సాదాసీదాగా ఉన్నది. ఇంతవరకు ఒక్కొక్క పద్దు ఇచ్చి ఆ పద్దుకు సంబంధించి 4, 5 అంశాలు జోడించి చెప్పేవారు. ఈసారి అదేమీ లేకుండా కరపత్రం చదివినట్లుగా ఉంది. ప్రభుత్వం యొక్క విధానాలు, చర్యలు స్పష్టమైన విధంగా లేవని తెలియజేయడం జరుగుతోంది. గవర్నర్‌గారి ప్రసంగంలో ముఖ్యమైన విషయాలేవీ ప్రస్తావించలేదు. ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ పెరిగిన ధరల మీద ప్రజల ఇబ్బందులు ఏమిటో కనీసం మాట మాత్రంగా కూడా చెప్పలేదు. అదేవిధంగా సుమారు రు.32,000 కోట్ల విద్యుత్ ఛార్జీలు పెంచారు. విద్యుత్ ఛార్జీలు, దానికి వడ్డీలు, సర్‌ఛార్జీలు అన్నీ కలిపి బిల్లులు వస్తున్నాయి. రైతాంగం మీద, ప్రజల మీద మోయలేనటువంటి భారం పడుతోంది. పెంచిన ఛార్జీలకు వ్యతిరేకంగా ప్రజలు అనేకరకాలైన ఉద్యమాలు చేస్తున్నారు. అయినా ఈ అదనపు భారం గురించి చెప్పకుండా సాధారణంగా ఇబ్బందులలో ఉన్నాం, కష్టాలలో ఉన్నాం ఇది తొందరలోనే పరిష్కారం అవుతుందని మాట్లాడడం వలన ప్రయోజనం ఏమిటి? అసలు విద్యుత్ కొరత ఉండడానికి గల కారణాలేమిటి? ప్రభుత్వం ముందుచూపు చర్యలు తీసుకుంటుందా లేదా? భవిష్యత్తులో ఏమి చేస్తుంది?

ఈ సమస్యను ఎలా పరిష్కారం చేస్తుందనే విషయాలను కనీసం ప్రస్తావించకపోవడం చాలా బాధాకరంగా ఉంది.

అదే విధంగా రాజకీయ పరిస్థితులు, శాంతి భద్రతలు ఎంత అస్తవ్యస్తంగా ఉన్నాయో మనందరికీ తెలుసు. కానీ ఆ విషయాలు కూడా ప్రస్తావించలేదు. ముఖ్యంగా రాజకీయ పరిస్థితులు తీసుకుంటే ప్రభుత్వం ఇక్కడి నుండి నడుస్తుందా? ఢిల్లీ నుండి నడుస్తుందా అర్థం కానటువంటి పరిస్థితి. సమన్వయం లేదు. మొన్నటివరకు మంత్రివర్గ సమావేశాలు కూడా జరగలేదు. ఇటీవల ఏదో కొద్దిగా ఏదో మంత్రివర్గ సమావేశాలు జరిగాయి. తెలంగాణా వాళ్ళు తెలంగాణా, ఆంధ్రా వాళ్ళు ఆంధ్రా, రాయలసీమ వాళ్ళు రాయలసీమ వాళ్ళతో మాత్రమే కూర్చొని మాట్లాడే దుస్థితి వచ్చింది. అస్తవ్యస్తమైనటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఒక దిశ, దశ లేనటువంటి పరిస్థితి.

స్థానిక సంస్థల ఎన్నికలు జరపలేదు. గ్రామాలలో స్థానిక పరిపాలన లేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. అసలు డి.డి.ఆర్.సిలు, సమీక్షా సమావేశాలు కానీ జరుగుతున్నాయా? కనీసం డి.డి.ఆర్.సి సమావేశాలకు మంత్రులు కూడా హాజరుకావడంలేదు. అందుకే పరిపాలనా వ్యవస్థ మొత్తం స్తంభించింది. గవర్నర్‌గారు ఈ విషయాలను ప్రస్తావించాలి కదా? మా ప్రభుత్వంలో ఈ లోపాలు, ఇబ్బందులు ఉన్నాయి, వాటి నుంచి బయటపడడానికి మేము ఆలోచిస్తున్నామనే మాట మాట్లాడకుండా అంతా సవ్యంగా జరిగిపోతోందని గవర్నర్‌గారి ప్రసంగంలో ఉంది. ఇది చాలా బాధాకరమైన విషయం. ఈ విషయాలన్నీ పరిశీలిస్తే ధన్యవాదాలు చెప్పడానికి మనసు రావడం లేదు. విమర్శించడం తప్ప మరొకమార్గం కనబడడంలేదు. "పనులన్నింటినీ ఒక పద్ధతి ప్రకారం సరైన అజమాయిషీతో సక్రమంగా సకాలంలో జరిపించడం నా విధానం" అని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు.

ఇప్పుడు నేను చెప్పినవన్నీ సక్రమంగా అమలు జరిగితే, సరియైన అజమాయిషీతో పనిచేస్తే మన ప్రభుత్వానికి మంచిపేరు రావడానికి అవకాశం ఉంది. కానీ ఆ విధమైన పద్ధతులు మాత్రం అమలుజరగడంలేదు. అయితే చెప్పుకోవడానికి మాత్రం గొప్పలు చెప్పుకున్నారు. కానీ ఆచరణలో మాత్రం చాలా అన్యాయమైన పద్ధతులు అనుసరిస్తున్నారు. తన మంత్రి పదవి కాపాడుకోవడం, 2014 సంవత్సరం వరకు ఈ ప్రభుత్వాన్ని ఎలా కాపాడుకోవాలో, ఏం చేయాలో మంతనాలు చేయడం, ఢిల్లీకి వెళ్ళడం, సంప్రదించడంలాంటివి మాత్రం పక్కా ప్రణాళిక, పక్కా పద్ధతి ప్రకారంగా జరుగుతున్నాయి. ఇది తప్ప ఇంక ఏ పనీ కూడా ప్రణాళికా ప్రకారంగా జరగడంలేదని తెలియజేస్తున్నాను.

షెడ్యూల్డు కులాలు, తెగలకు సంబంధించిన ఉప ప్రణాళిక చట్టం గురించి విపరీతమైన గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ఈ చట్టం విషయంలో అందరమూ సమర్ధించాము.

అనేకమంది పోరాటాలు చేశాము. 1980 సంవత్సరం నుండి పోరాటాలు మొదలుపెడితే ఇప్పటిదాకా ఆచరణ జరగలేదు. ఇప్పటికైనా ఆచరణ జరిగితే మంచిదే. ఇల్లు అలకగానే పండగకాదు. ఆచరణలో జరగాలి. ఈ సంవత్సరం ఇది చట్టం చేశారు సంతోషం. అయితే ఇప్పటికే రు.20,000 కోట్ల ఎస్.సి, ఎస్.టి నిధులు పక్కదారి పట్టాయని ప్రభుత్వమే అంగీకరించింది. మరి చట్టం చేసినటువంటి ఈ సంవత్సరమైనా గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఖర్చు పెట్టారా? ఖర్చు పెట్టలేదు. అలాంటపుడు ప్రభుత్వాన్ని ఎలా నమ్మాలి? కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వం అనేక చట్టాలు చేస్తున్నది. అయితే చట్టాలు చేయడంతోనే సరిపోదు. వాటిని అమలుచేయాల్సిన అవసరం కూడా ఉందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా 2011-12 సంవత్సరంలో రు.68,970లు తలసరి ఆదాయం ఉండేది. ఇక రానున్న కాలంలో రు.77,250లకు మించగలదని ఆశించడమైందని రాశారు. ఈ ఊహాగానాలెందుకు? ఏదైనా ఆధారముంటే ఒక స్పష్టమైన అంకెలతో ఈ పద్ధతి ప్రకారం, ఈ విధంగా తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పవచ్చు. ఆ విధంగా చెప్పకుండా వట్టి ఊహాగానాలతో కాలక్షేపం చేసే పరిస్థితి ఉంది.

అదే విధంగా నీలం తుఫాను గురించి చెప్పారు. మేము చాలా ఇన్‌పుట్ సబ్సిడీని పెంచామని చెప్పారు. పెంచినందుకు సంతోషమే కానీ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రంలో రు.3565 కోట్లు నష్టం వచ్చింది మమ్మల్ని ఆదుకోమని కేంద్ర ప్రభుత్వంతో చెప్తే రు.417 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుంది. మహారాష్ట్రకు రు.1900 కేటాయించి, మన రాష్ట్రానికి రు.417 కోట్లు మాత్రమే కేటాయిస్తే మనం సిగ్గుతో తలదించుకోవాలి. పార్లమెంట్ సభ్యులు కానీ, ప్రభుత్వం కానీ ఏమి చేస్తున్నట్లు? అసలు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు ఎందుకు తీసుకురాలేదో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని నేను తమరి ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. "తెలుగు బియ్యం, మన బియ్యం, రైతులకు వడ్డీలేని రుణాలు, సాగుదార్ల చట్టం, ఇందిర గృహ పథకం, ఇందిరా క్రాంతి పథకం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, రాజీవ్ యువ కిరణాలు, రచ్చబండ, మీ సేవా" ఇలా అన్ని పథకాల గురించి ఒక సగం పేజీలో దండకం చదివారు.

మ. 12.40

నేను చెప్పేదేమిటంటే, ఈ పథకాలు అన్నీ ఉన్న మాట నిజమే కానీ, ఇందులో అనేక లొసుగులు, లోపాలు ఉన్నాయి. ఇవి అమలుజరుగుతున్న తీరు, అందులో ఉన్నటువంటి లోపాలను కూడా తెలియజేస్తే ప్రభుత్వానికి ఒక హుందాతనం ఉంటుంది. ప్రభుత్వ పథకాల గురించి, అందులో జరుగుతున్న లోపాల గురించి చెపితే మనకున్న సమయం సరిపోదు కాబట్టి, నేను చెప్పదలచుకోలేదు. ప్రతి పథకంలో కూడా

లోపాలు ఉన్నాయి. ఈ లోపాలన్నీ సవరించినట్లయితే, ప్రజలకు కొంత ఉపయోగం జరుగుతుంది. ఉదాహరణకు 2009వ సంవత్సరంలో అభయహస్తం పథకం అన్నారు. జనాలను బాగా ఊరించారు. వారికి రూ.500 నుంచి రూ.3,000 దాకా వస్తాయని అన్నారు. ఇందులో 49 లక్షల మంది దరఖాస్తులు పెట్టుకుంటే కేవలం 9 లక్షల మందికి మాత్రమే ఇచ్చామని చెప్పారు. మిగిలిన 40 లక్షల మంది సంగతి ఏమిటి? వారికి ఇంకా ఎన్ని సంవత్సరాలకు వస్తుంది. ఈ విధంగా అన్నీ చెప్పుకుంటూ పోతే సమయం సరిపోదు. అందుకనే ఈ పథకాలలో జరుగుతున్నటువంటి లోపాలు చాలా భయంకరంగా ఉన్నాయి. ఆ పథకాలను సక్రమంగా అమలుచేయాలని కోరుతున్నాను.

రైతుల గురించి చాలా గొప్పగా చెపుతున్నారు. కానీ, మేము అడుగుతున్నదేమిటంటే, వర్షాలు సరిగ్గా కురవక అతివృష్టి,/ అనావృష్టి పరిస్థితులు నెలకొన్నాయి. వీటివల్ల రైతాంగం చాలా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడమే కాక, వారు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితులు కూడా ఉన్నాయి. వీటికి కరెంటు కూడా తోడయ్యింది. మీ ప్రభుత్వం నిజంగా రైతాంగానికి మేలు చేయదలచుకుంటే మొదటగా రైతులకు గిట్టుబాటు ధర అందించడం, రెండవది కరంటును సక్రమంగా 7 గంటల పాటు అందించండం. మీరు ఇస్తామన్న 7 గంటల కరంటును ఎటువంటి కోతలు లేకుండా ఇవ్వండి. అదేవిధంగా, సాగునీటి వనరులను పెంచండి. కనీసం, చిన్న నీటి వనరులను అయినా పెంచకుండా జాప్యం చేస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. జలయజ్ఞం అంటే ధనయజ్ఞంగా మారిపోయి, మూలపడిపోయింది. కనీసం చిన్న నీటివనరులను అయినా ఈ ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని పని చేయడం మంచిది. ఈ విధమైన సౌకర్యాలను రైతాంగానికి చేయకుండా, ఉత్తగా రైంతాంగానికి సంబంధించిన మాటలు చెప్పడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా అందరికీ వడ్డీ లేని ఋణాలు ఇస్తామన్నారు. కానీ బ్యాంకుల వారు ఇవ్వడం లేదు. తిరిగి వీరందరికీ వడ్డీలేని ఋణాలు ఇప్పించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నించాలని తమ ద్వారా కోరుతున్నాను.

జలయజ్ఞానికి సంబంధించి, ఉచిత విద్యుత్‌కు సంబంధించి కూడా గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. రైతాంగానికి ఉచిత విద్యుత్ కేవలం మూడు, నాలుగు గంటలకన్నా ఎక్కువ రావడం లేదు. ఒక ప్రక్కన వర్షాలు లేవు మరొక ప్రక్క విద్యుత్ కూడా లేదు. ఈ రెండూ లేకపోవడంతో వారు వ్యవసాయాన్నే బంద్ పెట్టుకున్నారు. అందుకని మీరు ఉచిత విద్యుత్ గురించి ఎంత తక్కువ చెపితే అంత మంచిది. మీరు 7 గంటల కరంటును కనుక గ్యారంటీగా ఇస్తే, ఉచిత విద్యుత్ గురించి చెప్పుకోవడంలో అర్థం ఉంది. కానీ, ప్రస్తుతం ఆ విధంగా లేదు. కనుక, రైతన్నలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి, కరంటు కోతలు లేకుండా గ్రామీణ ప్రాంతాలకు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయాలని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరుగుదొడ్లు, ఇందిరమ్మ ఇళ్ళ గురించి గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావించారు. కానీ, ఇందులో ఇందిరమ్మ ఇళ్ల గురించి వ్రాయలేదు కానీ, మరుగుదొడ్ల గురించి వ్రాశారు. మరుగుదొడ్లు నిర్మించడం వలన రాష్ట్రంలో నూటికి నూరు శాతం గ్రామీణ పారిశుద్ధ్యాన్ని సాధించుటకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇవన్నీ ఎక్కడ అమలుజరుగుతున్నాయి? మీరు ఇచ్చే డబ్బులు సరిపోవడం లేదు, ఎవరూ మరుగుదొడ్లను కట్టుకోవడం లేదు. మరి పారిశుద్ధ్యం ఎక్కడ ఉంది సార్? కనీసం ఎస్.సి., దళిత, గిరిజన వాడల్లో కూడా ఇదే పరిస్థితే ఉంది. మీరు ఇచ్చే డబ్బులు వారికి సరిపోవడం లేదు. కనీసం రూ.20,000లను అయినా మరుగుదొడ్లకు ఇచ్చినట్లయితే, వారు ఆ మరుగుదొడ్లను నిర్మించుకుంటారు. అదేవిధంగా, గృహాలకు సంబంధించి రూ.1,50,000లు ఇచ్చినట్లయితే, ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టుకుంటారు. అవేమీ ఇవ్వకుండా మీరు ఇళ్ళ గురించి, మరుగుదొడ్ల గురించి దండకం చదివితే, ఏమీ ప్రయోజనం లేదు. ఈ ప్రభుత్వం నూరు శాతం కట్టుబడి ఉన్నామని చెపుతున్నారు కానీ, అది అబద్ధం. అందుకని ఈ నిర్మాణాలకు సంబంధించిన సొమ్మును పెంచి, వాటిని అమలు చేసి, మంచి పేరు తెచ్చుకోండి. ఇందులో మాకు ఇబ్బంది లేదు. ఈ విధంగా అన్నింటిని అమలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అంతేగాకుండా, గవర్నరుగారి ప్రసంగంలో ఒకటే పేరాలో అన్ని వృత్తిదారులకు సంబంధించి చెప్పారు. చేనేత కార్మికులకు చాలా గొప్పగా చేశామని అన్నారు. అందులో మూడు బడ్జెట్‌లలో సుమారు రూ.312 కోట్లు ఇచ్చారు కానీ, వాటిని ఎక్కడా ఖర్చు పెట్టలేదు. ఎప్పుడు చూసినా ఋణ మాఫీ అనే అంటున్నారు. ఇది ఊతపదం క్రింద మారిపోయింది. అందుకనే నేతన్నలు ఈ రోజుకీ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 743మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే, ఇప్పటికి 340 మందికి మాత్రమే ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. మిగిలిన 400 మందికి ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వలేదు. అంటే, చనిపోయిన చేనేత కార్మికులకు ఇంకా ఎక్స్‌గ్రేషియా ఇవ్వని దుస్థితి ఈ ప్రభుత్వానికి ఉంది అంటే, అవన్నీ చెప్పకుండా మేము నేతన్నలకు చాలా గొప్పగా చేశామని అంటున్నారు. అంతేగాకుండా, కేంద్ర ప్రభుత్వ నిధులు అని కూడా అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కాదు, మన ప్రభుత్వం ఏం చేస్తోందని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఒకరోజు మొత్తం చేనేత కార్మికుల సమస్యలు విని, పరిష్కారం చేస్తానని సమావేశం ఏర్పాటు చేశారు. దానికి మేమందరం ఎంతో సంతోషించాము, చప్పట్లు కొట్టాము. చప్పట్లు చప్పట్లుగానే ఉన్నాయి తప్ప, ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యలేదు. అదేవిధంగా, గొర్రెల-మేకల పెంపకం దార్లు, క్షవర వృత్తిదార్లు, రజక వృత్తిదార్లు, వడ్డెర సంఘం వారు ఈ విధంగా సుమారు 11, 12 రకాల ఫెడరేషన్లు పెట్టి, బోర్డులు కూడా పెట్టారు తప్ప వారికి ఏ విధమైన నిధులు ఇవ్వలేదు. రజక కార్మికులకు ఈ సంవత్సరం సుమారు రూ.52కోట్లు కేటాయించారు. అందిరికీ తలా రూ.10, 15 వేల రూపాయలు సబ్సిడీ లేదా 50 శాతం లోన్లు ఇస్తామని చెపితే, ఇంతవరకూ ఒక్క పైసా లోన్లు కూడా ఇవ్వలేదు. ఇప్పుడు మార్చి నెల కూడా వచ్చేసింది. ఆ రూ.52 కోట్లు ఖర్చు పెట్టలేదు.

మొత్తం ఈ ఫెడరేషన్లకు రూ.109కోట్లు ఇచ్చారు కానీ, 109 పైసలు కూడా ఖర్చు పెట్టలేదు. బ్యాంకుల లింకేజి పెట్టారు కానీ, బ్యాంకుల వాళ్లు లోన్లు ఇవ్వడం లేదు. మేము ఈ విధమైన పరిస్థితి ఉందని మంత్రి సారయ్యగారిని కూడా అడిగాము. వారికి కూడా అవగాహన లేని పరిస్థితి ఉన్నది. ఆయన బ్యాంకులకు చెప్పామని, అందరికీ మార్చి, 31 లోపల ఇచ్చేస్తారని అన్నారు. ఇప్పటిదాకా ఒక్కరికి కూడా ఇచ్చిన పరిస్థితి లేదు. అందుకనే వృత్తిదారులకు సంబంధించి అనేక అంశాలు ఉన్నాయి. వారి పరిస్థితి చాలా అన్యాయంగా ఉంది. వారికి కేటాయించవలసిన నిధులు తక్షణం వారికి కేటాయించాలని, అదేవిధంగా వారికి ఖర్చుపెట్టాలని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఇందిరమ్మ అమృతహస్తానికి సంబంధించి అందులో పనిచేసేటటువంటి వారిలో ఆశా వర్కర్లు, మొదలైన వారు లక్షల సంఖ్యలో ఉన్నప్పటికీ, వారికి కనీస వేతనం కూడా లేదు. ఆఖరికి పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పంచేటటువంటి పౌష్టికాహారంలో కూడా అనేక లోపాలు జరుగుతున్నాయి. ఆ ఆహారంలో కూడా వాటి పీరియడ్ అయిపోయిన తరువాత సరఫరా చేస్తున్నారు, అందులో అవకతవకలు, అక్రమాలు జరుగుతున్నాయి. అందులో ఉన్న నిధులను కూడా తినేస్తున్నారు. అందుకనే ఈ పథకం కూడా చాలా లోపభూయిష్టంగా ఉంది. ఈ అంశం కూడా గవర్నరు గారి ప్రసంగంలో లేనటువంటి పరిస్థితి ఉన్నది. ఇది చాలా అన్యాయమైన పరిస్థితి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు 15 లక్షల మంది యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు, చాలా సంతోషపడ్డాము. కానీ, ఇప్పుడు ఇచ్చినటువంటి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో చేసే ఉద్యోగస్తులు లక్షల సంఖ్యలో పనిచేస్తున్నారు. వారికి కనీస వేతనాలు లేవు. అదేవిధంగా ఉద్యోగ భద్రత కూడా లేదు. జీతాలు సక్రమంగా రావడం లేదు. రోజూ వారందరూ ఇందిరాపార్కు దగ్గర ధర్నాలు చేస్తున్నారు. కానీ, ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదు. అసలు ఉన్న ఉద్యోగాలకే భద్రత లేదు. ఇక లేని ఉద్యోగాలకు ఎక్కడ నుంచి ఇస్తారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అందుకనే అందరికీ ఉద్యోగాలు ఇవ్వండి. లేకపోతే, కనీసం వారికి ఉద్యోగ భద్రతను అయినా కల్పించండి. అర్హతకల వారిని పర్మనెంటు చేయండి. ఆ విధంగా వారికి న్యాయం చేయండి తప్ప, మీరు వారిని ఉచితంగా ప్రలోభపెట్టి, ఆ నిరుద్యోగులకు అన్యాయం చేస్తే మాత్రం వారి ఉసురు మీకు తగులుతుంది. ఆ ఉసురు మీకు తగలకుండా, ఆ నిరుద్యోగులందరికీ ఉద్యోగ భద్రత, తగిన సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*మ.12.50*

వెనకబడిన, అల్పసంఖ్యాక వర్గాలకు కేటాయించిన బడ్జెటును పెంచాము, భూమిలేని పేదలకు భూమిని ఇచ్చాము, ఎస్.సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేశామని చెప్పారు. కానీ వారి పేర్లను వాడుకోవడమే తప్ప వారికి న్యాయం చేసేది లేదు. మైనారిటీల పరిస్థితి దారుణంగా ఉంది. బి.సిలకు, మైనారిటీలకు ఇచ్చినటువంటి నిధులు సక్రమంగా ఖర్చు పెట్టి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. ఇటీవల ఉగ్రవాద చర్యల వల్ల దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన బాంబు పేలుళ్ళలో అనేక మంది చనిపోవడం, గాయపడడం జరిగింది. మరణించిన వారికి రూ. 6 లక్షలు ఇచ్చారు, గాయ పడిన వారికి ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు కల్పించారు. చాలా సంతోషం. కానీ ముందు జాగ్రత్త చర్యలు ఏమి తీసుకున్నారు? శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తుంది? మేము ముందుగానే హెచ్చరించాము, రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇచ్చినా కానీ వారు పట్టించుకోలేదని కేంద్ర ప్రభుత్వం చెపుతుంది. మన రాష్ట్ర ప్రభుత్వ నిఘా సంస్థ ఏమి చేస్తుంది. ప్రభుత్వం అస్తవ్యస్తంగా ఉంది. ఈ ప్రభుత్వం పరిపాలనలో కొనసాగుతుందో, లేదో అనే సందేహంతో ఉంది కాబట్టి ఆ విధమైన అస్తవ్యస్త పరిపాలనా విధానాలు కొనసాగడం ద్వారా ఉగ్రవాదులకు అవకాశం దొరికి బాంబు పేలుళ్ళకు పాల్పడుతున్నారు. ఉగ్రవాదుల మీద చర్యలు తీసుకోండి. వారి మీద కఠిన చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. పేలుళ్ళకు ఎవరు బాధ్యులో తేల్చ లేదు. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా తమరిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.వెంకటేశ్వర్లు ః అధ్యక్షా! మంత్రులు ఎవరూ సభలో కనిపించడం లేదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః సభకు వారు (మంత్రులు) ఇచ్చే గౌరవం ఇదేనా. ఒక రకంగా ఇది సభను కించపరిచినట్లే.

శ్రీ పితాని సత్యనారాయణ ః అధ్యక్షా! శాసన సభలో అవిశ్వాస తీర్మానం ఉంది కాబట్టి..

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః ఏది ఉన్నాకానీ రావాలి. ఇక్కడ చర్చ జరుగుతుంటే రాకపోతే ఎలా? ముఖ్యమంత్రిగారితో మాట్లాడదాం.

శ్రీ పితాని సత్యనారాయణ (ఆచంట) ః అధ్యక్షా! ఈ సభను కించపరిచే ఉద్దేశ్యం మాకు లేదు. ఇవాళ చర్చలో పాల్గొనడానికే మంత్రులందరమూ వచ్చాము. శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టడం వల్ల మంత్రులందరూ అక్కడకు వెళ్ళడం జరిగింది. అంతే కానీ, శాసన పరిషత్తును కించపరిచే ఉద్దేశ్యం ఎవరికీ లేదు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః కొంత మంది మంత్రులైనా ఇక్కడ ఉండాలి కదా! ఇక్కడ చర్చ జరుగుతున్నప్పుడు మీరు అలా సమాధానం చెపితే ఎలా?

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ః అధ్యక్షా, మీరు ప్రభుత్వానికి డైరెక్షను ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః ముఖ్యమంత్రిగారితో మాట్లాడుదాం. రేపు మంత్రులందరూ సభలో ఉండేట్లు చేద్దాం.

శ్రీ దాడి వీరభద్రరావు ః రేపటి వరకూ ప్రభుత్వం ఉంటే..

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః ప్రభుత్వం ఉండక ఎక్కడికి పోతుంది. ఉంటుంది లేండి.

()

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగాన్ని ప్రస్తావించడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన బాంబు పేలుళ్ల విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని మేము, ప్రజలందరూ కూడా భావిస్తున్నాము. ఈ సందర్భంలో నేను కొన్ని పాయింట్లను చెప్పదలిచాను. మన రాష్ట్రంలో Counter Terrorism Activity control చేయాలంటే, 1) the Government needs strong Political determination to end the Terrorism regardless of the political and electoral consequences. 2) Professional Policing and independent political interference should be there. 3) High quality intelligence gathering. ఈ మూడు విషయాలలో ఎక్కడా కూడా మనం సక్సీడ్ కాలేదు. దాని ఫలితంగానే ఎక్కడో అఫ్జల్‌గురునో ఇంకెవరినో ఉరి తీస్తే, ఇక్కడ మనం అనుభవించాల్సి వస్తుంది. మన హైదరాబాదులో మన సోదరులను మనం కోల్పోవాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ముందే హెచ్చరించినా, మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోక పోవడం వల్లనే ఈరోజు చట్టసభల్లో మరణించిన వారికి నివాళులు అర్పించాల్సిన పరిస్థితి వచ్చింది. నేనొక సింపుల్ సొల్యూషన్ చెపుతున్నాను. కమర్షియల్ కాంప్లెక్సుల మీద ఒక కండిషన్ పెట్టండి. The Commercial Complexes should have provision of CCTVs. కెమెరాతో కవర్ చేసి, పోలీస్ నెట్‌వర్క్‌లో అప్‌లోడ్ చేయమనండి. ఒక్క 24 గంటలలో మొత్తం హైదరాబాదు నగరం మీ ఆధీనంలోకి వస్తుంది. మీరు (పోలీసు యంత్రాంగం) ఇంట్లో కూర్చుని మొత్తం హైదరాబాదులో ఏమి జరుగుతుందో చూడవచ్చు. ఈ రోజు మీరు (డెప్యూటీ ఛైర్మన్) మీరు కూర్చున్న స్థానంలో నుంచే, అమెరికా ప్రసిడెంటు ఆఫీసుకు ఫోను చేసి, మీ కారు ఎక్కడ పార్కు చేసి ఉందో అడిగితే, ఒక్క ఐదు సెకన్లలో ఎక్కడ ఏ కోణంలో పార్కు చేసి ఉందో ఆయన చెప్పేస్తారు. Because, they have that satellite facility and they have the infrastructure. మనం ఆ విధంగా చేయలేమా? మన రాష్ట్రంలో సెక్యూరిటీ ఏజెన్సీలు పుట్టగొడుగుల్లా వున్నాయి. కానీ ఏమి లాభం? సెక్యూరిటీ ఏజెన్సీల మీద ఒక చిన్న కండిషను పెట్టండి.

ప్రతి కర్మాగారానికి  పర్మిషను ఇచ్చేటప్పుడు కెమెరాలను పెట్టమని, పెట్టకపోతే లైసెన్సులు ఇవ్వవమని చెప్పండి.  వాళ్ళకు డైరక్షను ఇవ్వండి.  మీరు ఇలాంటి ప్రక్రియకు పూనుకోవలసిన అవసరం ఉంది. లేకపోతే జన నష్టం జరుగుతుంది.  మీరు అసాంఘిక చర్యలను అదుపులోకి తేలేక పోతే, ప్రజలు ఎవరికి చెప్పాలి.  ఇలాంటి చిన్న చిన్న చర్యలు తీసుకోవాలని నేను డిమాండు చేస్తున్నాను.  పోలీసు పెట్రోలింగ్ వ్యాన్ ఫ్లాష్ చేసుకుంటూ రోడ్డు ప్రక్కన ఉంటే, అసాంఘిక చర్యలకు పాల్పడే వ్యక్తులను భయపెట్టినట్లు అవుతుంది.  ప్రజలను అప్రమత్తం చేసే అవకాశం ఉంటుంది.  అలాగే computerization of police system.  ఈ వ్యవస్థకు  గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిధులను కేటాయిస్తుంది.  ఆ నిధులను ఎంత ఖర్చు పెట్టారు?  అసలు మీరు పోలీసు వ్యవస్థను కంప్యూటరైజ్ చేశారా? చేయలేదా.  మాజీ డి.జి.పిగా పనిచేసిన అరవిందరావుగారు  ఒక డిబేట్‌లో మాట్లాడుతూ, ఇంత పెద్ద మహా నగరానికి  కొన్ని కారణాల వల్ల సిబ్బందిని నియమించ లేకపోతున్నాము.  మాకున్న సిబ్బంది ఏడు వేలమంది మాత్రమే.  రాం భరోసా మీద భద్రత నడుస్తోంది,  కేవలం దేవుడి దయతో భద్రతతో వున్నామని ఆయన అన్నారు.  ఇంటెలిజెన్స్ వ్యవస్థకు చీఫ్‌గా వ్యవహరించిన ఆయన కామెంటు ఇది.

1.00pm

శ్రీ వై.శివరామిరెడ్డిః  హైదరాబాదులో పోలీసు ఉద్యోగాలకు ఎవ్వరూ అప్లై చేసుకోకుండా చేసింది మీరే కదా !

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః  దానికి మీరు సొల్యూషన్ కనుక్కోండి, తెలంగాణా ఇచ్చేయండి. తెలంగాణాపై శాసన మండలిలో చేసిన తీర్మానాన్ని ఆరు నెలల నుంచి కేంద్రానికి పంపించడానికి  మీరు ఆలోచన చేస్తుంటే చివరికి దాడి వీరభద్రరావు గారు కూడా వచ్చి అయ్యా, ఆ తీర్మానాన్ని పంపమని చెప్పే పరిస్థితి వచ్చింది.

శ్రీ సింగం బసవపున్నయ్య ః (మైకు లేకుండా)ః  మీరు పోలీసు డిపార్టుమెంటులో పని చేశారా?

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః   నేను పోలీసు డిపార్టుమెంటులో పని చేయలేదు కానీ  I was the Private Secretary to a Home Minister of this State.   I know how this system functions.  అందుకే చెబుతున్నాను.   మీరు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టే అవసరం లేకుండా ఏవిధంగా భద్రతా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉందో చెబుతున్నాను.  కంట్రోలింగ్ ఆఫీసర్స్‌ను రోడ్ల మీద పెడితే క్రైమ్ కంట్రోల్ అవుతుంది.   ఈరోజు ఎయిర్ టికెట్స్ ఇచ్చే ఏజెంట్ ఉన్నాడు, రైల్వే టికెట్స్ ఇచ్చే ఏజెంట్ ఉన్నాడు, టిక్కెట్లు తీసుకునే వారికి సంబంధించి బార్ కోడింగ్ ఇవ్వమని వాడికి చెప్పండి. ఐరిష్ తీసుకోమని చెప్పండి. ఆవిధంగా చేస్తే ఎయిర్‌పోర్టులో మొత్తం సెక్యూరిటీ వాళ్లనే తీసేయవచ్చు. సంబంధిత వ్యక్తి పోతేనే ఆ గేటు ఓపెన్ అవుతుంది.  ఎంత ఈజీ సిస్టం సార్ ఇది . ఐరిష్ తీసుకునే పద్ధతిని

అమలు చేయండి. మీరు ఆధార్ ప్రాజెక్టులో ఆవిధంగా పెట్టారు కదా . మీరు ఆ పద్ధతిలో ఎయిర్/రైల్వే టికెట్స్ జారీ చేస్తే ఎయిర్‌పోర్టులో, రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులు మాత్రమే ఉంటారు, వేరే వాళ్లు ప్రవేశించడానికి అవకాశం ఉండదు. అలాంటి innovative ideas తో సెక్యూరిటీ గురించి ఆలోచించాలి. దాని ప్రస్తావనే లేకుండా, ఊరకే అక్కడ, ఇక్కడ
సంతాపం ప్రకటిస్తే ఏమి ప్రయోజనం? ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని చెబుతున్నాను. మినిమమ్ ఇన్వెస్ట్‌మెంటుతో మీరు ఈ పనులు చేయవచ్చు. సెక్రటేరియట్, గవర్నమెంటు ఆఫీసుల్లో ఎంప్లాయిస్‌కు పాసులిచ్చి బార్ కోడింగ్ పెట్టండి . సంబంధిత ఉద్యోగి తన కన్నుతో చూస్తేనే గేట్ ఓపెన్ అయ్యేలా పెట్టండి. How much it costs? మీకు కావాలంటే నేను ప్రాజెక్టు రిపోర్టు ఇస్తాను. నాకేమీ కంపెనీ లేదు, ఆ టెండర్ ఎవరికైనా ఇచ్చుకోండి, నాకేమీ అభ్యంతరం లేదు. ఆమ్‌దానీ గురించి కాదు, రక్షణ గురించి చెబుతున్నాను. ఆవిధంగా చేస్తే unwanted person ఎవ్వరూ కూడా సెక్రటేరియట్‌లో ఎంటర్ కాలేడు. ఒక సింగిల్ మెషిన్ గన్‌తో ఒక్క కానిస్టేబుల్ మొత్తం సెక్రటేరియట్‌ను కాపాడుతాడు. అలాంటి ఇన్నోవేటివ్ ఐడియాస్‌తో మీరు ముందుకు రండి. Do not leave the law and order to the mercy of God. It is not my comment. Former DGP said that our security is in the hands of God. శివరామిరెడ్డిగారు ఇంతకు ముందు ఒక మాట అన్నారు. మీరు హైదరాబాదు ఫ్రీ జోన్ అని చెప్పడం మూలంగానే సమస్య ఉత్పన్నమై పోలీసు నియామకాలు అగిపోయాయి, Yes I agree. But who is responsible for that? Who is responsible for the delay? మూడేళ్ల నుంచి నానబెట్టి, సత్వరమే తేల్చకుండా మళ్లీ ఈవిధంగా మాట్లాడడం కరెక్టు కాదు. Let us not escape from our responsibility. ఇది చాలా సీరియస్ అంశం, చాలా సింపుల్ సొల్యూషన్స్ ఉన్నాయి. ఈ సెక్యూరిటీని ప్రైవేటు వారికి అప్పజెప్పండి. ప్రైవేటు సెక్యూరిటీ వాళ్లకు, టిక్కెట్ ఏజెంట్లకు, డిటెక్టివ్ ఏజన్సీలకు, ఇండస్ట్రీస్ వాళ్లకు కెమెరాలు ఏర్పాటు చేయమని కండిషన్ పెట్టండి. ఐరిష్ చేయడానికి వాడే వంద రూపాయలు కలెక్ట్ చేసుకుంటాడు. ఇలాంటి కార్యక్రమాలు చేయకపోతే రాబోయే రోజుల్లో చాలా తీవ్ర పరిస్థితులు వస్తాయి. ఎక్కడో విశాఖపట్నంలోనో లేకపోతే హైదరాబాదులోనో మనం heavy price pay చేయనవసరం లేదు. సభలో ఉన్న ఏకైక మంత్రిగారిని కోరుతున్నాను, నా సూచనలు గవర్నమెంటుకు చేరవేయండి. That is one aspect which is being overlooked and grossly neglected.

సార్, నేను రకరకాల అంశాల జోలికి పోకుండా ముఖ్యమైన అంశాల గురించే చెబుతున్నాను. ట్యాక్స్ కలెక్షన్‌కు సంబంధించి గుజరాతును మోడల్‌గా తీసుకోండి. గుజరాతు ముఖ్యమంత్రి ఏమి చెబుతున్నాడంటే – అక్కడ రెండు చెక్‌పోస్టులు ఉన్నాయట. ముంబయి బోర్డర్‌లో రూ.50కోట్లు కలెక్ట్ అవుతోంది, వాళ్ల బోర్డర్‌లో రూ.200కోట్లు కలెక్ట్ అవుతోందట . Lot of transactions are taking place in Hyderabad. ఈరోజు హైదరాబాదులో క్రయ విక్రయాలను అంచనా వేస్తే, లక్షల కోట్ల రూపాయల టర్నోవర్ జరుగుతోంది. కానీ వాళ్లెంత ట్యాక్స్ పే చేస్తున్నారు? దుకాణానికి పోతే రశీదు కూడా ఇవ్వడు. రసీదు కావాలంటే ఎక్కువ రేటు, రశీదు వద్దంటే తక్కువ రేటని చెబుతాడు. Common man tendency

ఎలా ఉంటుంది? Without receipt, thousands of crores of transaction ఈ రాష్ట్రంలో జరుగుతోంది. దానికి అడ్డుకట్ట వేయండి. ఉన్న రూల్స్‌ను కట్టుదిట్టంగా అమలు చేయండి. చెక్‌పోస్టులు పెట్టండి, సేల్స్ ట్యాక్స్ ఆఫీసర్స్‌ను పెట్టండి, మీ వ్యాట్‌ను మీరు కలెక్టు చేసుకోండి . అలా చేస్తే మేమందరమూ ఇక్కడ కూర్చొని ధర్నాలు చేయవలసిన అవసరం రాదు. Hike in power tariff అవసరం లేదు. మీరు ట్యాక్సులు సరిగా వసూలు చేయరు గానీ ప్రజల మీద మాత్రం భారం వేస్తామంటున్నారు, ఇది కరెక్టు కాదు. దయచేసి ట్యాక్స్ కలెక్షన్‌ను స్ట్రీమ్‌లైన్ చేయండి. ఆఫీసర్స్‌ను నియమించండి. చాలా సోర్సెస్ మన దగ్గర వేస్ట్‌గా పోతున్నాయి. Even in drugs millions of rupees are being just wasted. ఈరోజు గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్‌లో ఇంకా పాఠ్యపుస్తకాలు ప్రింట్ కాలేదు, teachers should agree with me. Text books కు సంబంధించిన పేపర్ ఇంకా రాలేదు. నేను కనుక్కుంటే వాళ్లు చెబుతున్నదేమంటే – 22వేల టన్నుల పేపరు ఇంకా రావాలట ! పేపరు ఎప్పుడు వస్తుంది, జూన్ నాటికి ఎలా పాఠ్యపుస్తకాలు సరఫరా చేస్తారు? దీంట్లో కూడా పెద్ద స్కాములున్నాయి సార్. ఇక్కడ ఉన్న వాడెవ్వడూ ప్రింటింగ్ చేయడం లేదు . మీరు వంద మందికి టెండర్ ఇస్తే , వాడెళ్లి తమిళనాడులో చేసుకుంటున్నాడు. మంత్రిగారూ, దయచేసి ఎగ్జామిన్ చేయండి. లేకపోతే రాబోయే సెషన్‌లో ఈ పాఠ్యపుస్తకాల అంశం మీద గందరగోళం జరుగుతుంది. గతంతో పోలిస్తే, ఇప్పటికీ పేపర్ రాలేదు, టెండర్ ప్రక్రియ ఫైనలైజ్ కాలేదు, you are going to face a real trouble. First class నుంచి పదో తరగతి వరకు ఎక్కడ చూసినా సప్లై రెడీగా లేదు. Please go and examine this, whether it is true or not. దయచేసి చర్యలు తీసుకోండి.

ఇంతకు ముందు మా మిత్రులు చెప్పినట్లు, ప్రభుత్వంలో preparedness లేదు. రైల్వే సహాయ శాఖ మంత్రి పదవి మాకు ఇచ్చారు, ప్రాజెక్టులు శాంక్షన్ అవుతాయని అన్నారు. కొత్త ప్రాజెక్టు ఒక్కటీ రాలేదు, ఉన్న ప్రాజెక్టులకు ఫండ్స్ రాలేదు. తమిళనాడును ఎగ్జాంపుల్‌గా తీసుకోండి. వాళ్లు అడిగిన ఒక శాఖ ఇవ్వకపోతే, కేంద్రానికి పూర్తిగా సహాయ నిరాకరణ చేస్తే, కేంద్ర బ్రతిమాలి, పిలిపించుకుని షిప్పింగ్ మినిస్ట్రీ వాళ్లకు అప్పజెప్పింది. మీరు కూడా రాష్ట్రం నుంచి కేంద్రానికి చాలా సపోర్టు చేస్తున్నారు. యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించడంలో, definitely you have done a commendable job. I really appreciate. At the same time, మీరు చేపట్టిన రకరకాల పథకాలను చెక్ చేయకపోతే ప్రమాదం వస్తుంది.

ఈరోజు నిర్భయ ఫండ్ కోసం వెయ్యి కోట్లు పెట్టారు. ఉమెన్ బ్యాంకు కోసం మీరు వెయ్యి కోట్ల ఫండ్ పెట్టినా, హవాలా పేరు మీద హైదరాబాదులో లక్షల కోట్ల కార్యకలాపాలు జరుగుతున్నాయి. దాన్ని చెక్ చేయండి. ట్యాక్స్ వేస్తారనే భయంతో తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ పోయింది, parallel banking వ్యవస్థ తయారైంది. వాడికి పది లక్షలు అప్పజెప్పితే, ఒక ఐదు వేలు

తీసుకుని బాంబేలో డెలివరీ చేస్తున్నాడు. It is a fact. Business people stopped putting in the banks crores of rupees. To avoid tax, they are resorting to hawala system. చెక్ పెట్టండి. చెక్ పెడితే ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఆ డబ్బును మీరు మంచి పథకాలకు వినియోగించుకోచ్చు. ఒక స్కోప్ ఉంది, ఇవన్నీ ప్లగ్ చేయండి. రెవెన్యూ కలెక్షన్ ఇంప్రూవ్ అవుతుంది. Tax evasion అరికట్టండి. ఇది చేయకపోతే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఇంతకు ముందు ఆవేదన చెందినట్లుగా రాబోయే సభలో కూడా ఇదే ఆవేదన వెలిబుచ్చుతాం, మీరు చెప్పేది మీరు చెబుతారు, మేము చెప్పేది మేము చెబుతాం .

తెలంగాణా కోసం వెయ్యి మంది పిల్లలు చనిపోతే, ఆ పిల్లల గురించి గానీ తెలంగాణా గురించి కానీ గవర్నర్‌గారి ప్రసంగంలో ఒక్క మాట కూడా మాట్లాడడానికి అవకాశం లేని పరిస్థితి ఈరోజుంది. ఈరాష్ట్రంలో ఏమీ జరగలేదు, అంతా ప్రశాంతంగా ఉన్నట్లు చెప్పడానికి ప్రయత్నించారు. ఆంధ్రా మంత్రి తెలంగాణాకు రారు, తెలంగాణా మంత్రి ఆంధ్రాకు వెళ్లని పరిస్థితి వుంది. ముఖ్యమైన అంశాలను గుర్తించడానికి కూడా మీరు ధైర్యం చేయకపోతే ఎలా? వాటి గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రస్తావన లేకపోతే ఎలా? కనీసం వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామనో, ఫ్యామిలీకి రిలీఫ్ ఇస్తామని కూడా చెప్పలేదు. మన ప్రాంత నాయకులు పెద్ద పెద్ద మేళాలు పెట్టి ఒక పది చెక్కులు ఇచ్చి మరచిపోయారు. ఆ ఇచ్చేదేదో ప్రభుత్వం తరపున ఇవ్వండి. Suicides ను discourage చేయండి. I do not support suicides. But, definitely those families deserve some kind of consideration. ఏవిధంగానైతే బాంబ్ బ్లాస్ట్‌లో అమాయకులను పోగుట్టుకున్నామో, మా తెలంగాణా పిల్లలు కూడా అమాయకులే. వారి మీద పెట్టిన కేసులను ఎత్తేస్తామన్నారు. ముఖ్యమంత్రిగారు సభలో లేరు. సభలో ఉన్న మంత్రి(శ్రీ పితాని సత్యనారాయణ)గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. సంబంధిత మంత్రికి చెప్పండి. ఎప్పుడు ఈ కేసులను పూర్తిగా ఎత్తేస్తారు? మేము బయటకు పోతే మా పిల్లలు మమ్ములను అడుగుతున్నారు, అన్నా మీకు అవకాశం వస్తే ప్రభుత్వాన్ని అడగండి, ఉద్యోగాలకు అప్లై చేసుకోలేకపోతున్నాం, మిగిలిన కేసులను ఎప్పుడు ఎత్తేస్తారో అడగమని అంటున్నారు.

లక్ష ఉద్యోగాలు ఇస్తున్నామని మీరు చెబుతున్నారు. మీకొక క్లాసిక్ ఎగ్జాంపుల్ చెబుతాను. మంత్రిగారు నోట్ చేసుకోవాలి. సెక్రటేరియట్‌లో రిక్రూట్‌మెంట్ పేరు మీద 15మంది అభ్యర్థులకు ఎపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చారు. అభ్యర్థులు ఎపాయింట్‌మెంటు లెటర్స్ పట్టుకుని సెక్రటేరియట్‌లోకి పోవడానికి ప్రయత్నం చేస్తే they were not allowed because they were not really recruited. I.T. Department Secretary సంతకంతో ఎపాయింట్‌మెంట్ ఆర్డర్ ఉంది. ఇంటర్వ్యూ ఎక్కడ అయింది? జిఏడి లో సియం ఆఫీసు క్రింద మూడో ఫ్లోర్‌లో ఎవడో అటెండర్ అభ్యర్థులను లోపలికి పంపిస్తుంటే అక్కడ ఒక క్లర్క్ ఇంటర్వ్యూ చేసి ఎపాయింట్‌మెంటు ఆర్డర్ ఇచ్చాడు. సార్, మమ్ములను సెక్రటేరియట్‌లోకి పోనీయడం లేదంటూ ఆ ఆర్డర్స్‌ను పట్టుకుని వాళ్లంతా నాదగ్గరకు వచ్చారు. నేను

ఐ.టి. సెక్రటరీ గారికి ఫోను చేస్తే, ఆ సంతకం నాది కాదు, ఆ ఆర్డర్స్ నేను ఇవ్వలేదని అన్నారు. మీ లక్ష ఉద్యోగాలకు సంబంధించి కూడా అవిధమైన ఫోర్జరీస్ ఏమైనా ఉన్నాయోమో ఒకసారి చూసుకోండి. It is a fact, I will give you the details. తప్పులున్న వాటిని సరిజేసుకోండి. జిఏడి లో ఎలా అవుతుంది ఇంటర్వ్యూ? బయట ఏదో ఒక హోటల్ రూములో రిక్రూట్‌మెంటు చేసి ఆఫీసుకు పంపిస్తే, I can appreciate, కానీ How in GAD/C.M's Office that can take place?

1.10pm

ఆ తరువాత పోలీస్ కంప్లైంట్ ఇవ్వవలసి వచ్చింది. తరువాత ఒక్కొక్క ఉద్యోగానికి రూ. 5లక్షలు లంచం ఇవ్వవలసి వచ్చింది. I got it repaid. కాబట్టి ఇటువంటివి కూడా జరుగుతున్నాయని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఒకసారి ఎప్పుడైనా ఇందిరాపార్కు వద్దకు వెళ్లి చూస్తే, ప్రతిరోజూ టెంట్లు వేసుకుని కాంట్రాక్టు ఉద్యోగులు ధర్నాలు చేస్తున్నారు. ప్రభుత్వానికి కూడా అలావాటైపోయింది. ఎవరైనా ప్రభుత్వం తరపున వెళ్లి మాట్లాడి ఆ ధర్నాలను ఆపుచేయించాలి. ఈ మధ్య కాంట్రాక్టు టీచర్లు, గెస్ట్ టీచర్లు కొంతమంది 160 రోజులనుండి టెంట్లు వేసుకుని ధర్నాలు చేస్తున్నారు. ఎయిడెడ్ టీచర్లకు జీతాలు రావడం లేదని ఆందోళన చేస్తున్నారు. సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుంటున్నారు కదా! లక్ష ఉద్యోగాల మాట దేవుడెరుగు, ముందు ఉద్యోగాలు చేస్తు న్నవాళ్లకు జీతాలు ఇవ్వండి. ఆ టెంట్ల దగ్గరకు ఎవరైనా ఒక ప్రభుత్వ అధికారిని పంపించి మాట్లాడించండి. వాళ్ల సమస్యలు పరిష్కారమవుతాయి. కాబట్టి ఇటువంటి వాటిపై దృష్టి పెట్టవలసిన అవసరమున్నదని నేను మనవి చేస్తున్నాను. We are not interested in coming and criticising you. మీ పథకాలను మెచ్చుకుంటూనే ఈ మాటలు చెబుతున్నాను.

పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా అన్నారు బాగుంది. ప్రాణహిత –చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి నేను సంబంధిత కేంద్ర మంత్రి దగ్గరకు వెళ్లి అడిగితే వాళ్లు impossible అని చెప్పారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టుకు, పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చినటువంటి జాతీయ హోదా ఇవ్వడం అయ్యే పని కాదు అని సంబంధిత అధికారి చెప్పారు. రానప్పుడు రాదని చెప్పండి. వస్తుందని మేమెందుకు ఆశతో బ్రతకాలి? సార్, మీ ద్వారా మరో ముఖ్యవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురాదల్చుకున్నాను. ఈ పథకాల గురించి చాలా నిధులు లాప్స్ అవుతున్నాయి. అగ్రికల్చరల్ మినిస్ట్రీలో ఫండ్స్ ఉన్నాయి, రూరల్ డెవలప్‌మెంట్‌లో ఫండ్స్ ఉన్నాయి కానీ రకరకాల ఫండ్స్‌ను తీసుకోవడంలో మనం ఫెయిల్ అవుతున్నాము. స్థానిక సంస్థలకు నిర్ణీత సమయంలో ఎన్నికలు జరపలేదని ఇప్పుడు లోకల్ బాడీలకు ఇచ్చే నిధులను ఆపివేశారు. అంటే ఇది ఎవరి బాధ్యత? ఇటువంటి నిధులను మొబిలైజ్ చేయడంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఏ.పి. భవన్‌లో ఒక ప్రత్యేక అధికారిని కో–ఆర్డినేటర్‌గా పెట్టండి. మన ఎం.పిలు మరచిపోతే వాళ్లకు చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈ విధంగా పలు కేంద్ర

శాఖలలో రకరకాల నిధులు నిర్వీర్యమైపోతున్నాయి. అంటే మనకు చెందవలసినవి రాకుండా పోతున్నాయి. వేరే రాష్ట్రాలకు నిధులు వస్తున్నాయి, మన రాష్ట్రానికి రాకపోతే బాధగా ఉంటుంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

వరంగల్‌లో ఎయిర్‌పోర్టు గురించి నేను కేంద్రప్రభుత్వంలో అడిగినప్పుడు అక్కడ భూసేకరణ నిమిత్తం రూ.25కోట్లు కావలసి వస్తుందని తెలిపారు. ఇంకా భూసేకరణ పూర్తి కాలేదు. ఈ విధంగా పొడిగించుకుంటూ పోతే వరంగల్ ఎయిర్‌పోర్టు రావడానికి మరో 25 సంవత్సరాలు పడుతుంది. నిధులు ఇస్తామని కేంద్ర మంత్రివర్యులు శ్రీ అజిత్ సింగ్ గారు చెప్పినా కూడా కావలసిన స్థలాన్ని సేకరించుకోలేక, కనీస మౌలిక సదుపాయాలు సమకూర్చుకోకపోతే ఎలా? కాబట్టి, నేను మన గౌరవ మంత్రివర్యులను కోరేదేమంటే ఇటువంటి కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల మనం ఎంతో నష్టపోతున్నాము. కేంద్రంలో ఒక సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేసుకుని అధిక నిధులను రాబట్టుకోవాలి గానీ, ఉన్న నిధులు మురిగి పోకూడదని నేను మనవి చేస్తూ, నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10 a.m.

(Then the House adjourned at 1.14 p.m. to meet again on Saturday, 16th March, 2013 at 10 a.m.)